ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 20, నవంబర్ 2022 16 పేజీలు




# తెలంగాణ వ్యాప్తంగా బస్తీ దవాఖానాలు

-ప్రైవేట్ ఆసుపత్రుల్లో డబ్బు వృథా చేసుకోవద్దు

-రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



అంపశయ్యపై సింగరేణి

ఉరితాళ్లలా మారుతున్న కేంద్రం విధానాలు

తెలంగాణలో చిన్నబోతున్న సిరుల తల్లి

# గనులకు గండం

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలని సింగరేణి కాలరీస్ సంస్థ పేరు రానున్న కాలంలో మాయం కానుంది. కేంద్ర ప్రభుత్వం తాను రూపొందించిన విధానాలు ఆ దశలోనే అమలు జరుగుతున్నాయి. సింగరేణి సంస్థను నిజంగానే కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం లేదు. ఎందుకంటే ఇటీవల రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఆ సందర్భంగా రామగుండం వచ్చిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ సింగరేణి కార్మిక వర్గం సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తారని ప్రచారం ఉధృతంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి ఆ బహిరంగ సభలో ఒక క్లారిటీ మాత్రం ఇచ్చారు.

2లో..

తిరుమలనగర్ వెంచర్‌లో రహదారి మూసివేత

గ్రామ పంచాయతీ ముందు వింత పంచాయితీ

రూ.కోట్ల విలువైన ప్రాజెక్ట్‌కి కొత్త కష్టాలు

# పేటలో.. రియల్ పంచాయితీ

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** ఎంకిపెళ్ళి సుబ్బి చావుకొచ్చిందన్న సామెతలా..,అశ్వారావుపేట పట్టణంలో ఓ పాత రియలెస్టేట్‌లో వచ్చిపడ్డ వివాదం.., దీనికి పడమటి దిక్కున వేసిన కొత్త వెంచర్‌కి కష్టాలు తెచ్చిపెట్టింది. గుర్రాలచెర్వు రోడ్‌లో ఇద్దరు బలవంతుల ప్లాట్ల వ్యాపారంలో శనివారం దొర్లిన అపశృతులు ఆసక్తికరంగా తయారయ్యాయి. ఇంతకీ విషయం ఏమంటే..,2014 సంవత్సరంలో రెవెన్యూ సర్వే నెంబర్లు 1341,1342 లకు సంబంధించిన షుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో రాచూరి.సుబ్బారావు అను వారు వెంచర్ వేశారు. అందులో ప్లాట్లన్నీ అమ్ముడుపోవడమే కాదు..,చాలామంది ఇళ్ళు కట్టేసుకున్నారు. ఇప్పుడదో కాలనీ అయిపోయింది. దీనికి "తిరుమలనగర్ ఫేజ్-1 గా" నామకరణం కూడా చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఇదే సుబ్బారావు పట్టాదారుగా ఉన్నట్టి సర్వే నెంబర్:1341/1 లో (ఇది ఈ తిరుమలనగర్ వెంచర్‌కి పడమటి బాగాన ఉంటుంది) మరో 3ఎకరాల 21 కుంటల విస్తీర్ణంలో కొందరు



2లో..



2లో..

## సత్తుపల్లి రైల్వేలైన్‌ను సందర్శించిన దక్షిణ మధ్య రైల్వే ఈడి



2లో...

# కేటీపీఎస్ అధికారుల గుండెల్లో రైళ్లు

తీగె లాగితే కదలనున్న డొంక

సివిల్ పనుల టెండర్లపై నోరువిప్పనున్న అధికారులు, కాంట్రాక్టర్లు..?

**పాల్వంచ, నవంబర్ 19 - ప్రభాతవార్త:** తమకు అనుకూలంగా ఉన్న వారికే టెండర్లు దక్కేలా చేస్తూ... వారి నుంచి లక్షల్లో డబ్బులు దండుకొని కేటీపీఎస్‌కు నష్టానిన కలిగిస్తున్నారని, టెండర్ల పేరుతో కేటీపీఎస్ ఏడో దశ సివిల్ పనుల తీరులో జరుగుతున్న అవినీతి అక్రమాలపై 'వార్త' దినపత్రికలో శనివారం ప్రచురితమైన 'కేటీపీఎస్‌లో విధేయులకే సివిల్ పనులు' అనే శీర్షికతో అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. కేవలం కుర్చీకే పరిమితమై... ఎలాంటి అనుభవం లేని అధికారికి అందలం

# సాగర్ కాలువలో పడి ఇద్దరు విద్యార్థులు గల్లంతు

- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**పెనుబల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త** మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామం వద్ద గల నాగార్జునసాగర్ కాలువలో పడి ఇద్దరు విద్యార్థులు గల్లంతైన సంఘటన



2లో...

# గనులకు గండం

(మొదటి పేజీ తరువాయి..)

అదేమంటే సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేట్ పరం కేంద్ర ప్రభుత్వం చేయదు. ఆ ఆలోచన కూడా కేంద్ర ప్రభుత్వానికి లేదని, భవిష్యత్‌లో కూడా ఇలాంటి ఆలోచన భాజాపా ప్రభుత్వానికి రాదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తేల్చి చెప్పారు. ఇది విన్న కార్మిక వర్గం ఊపిరి పీల్చుకున్నారు. ఇక మా సింగరేణి బొగ్గు గనులు ప్రైవేట్ కావని, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పెద్ద బహిరంగ సభలో ప్రకటించారని సంతృప్తి చెందారు. వాస్తవానికి ఈ మాటనే కార్మిక వర్గం మంచిగా గమనించాలి. సింగరేణి బొగ్గు బాయిలను ప్రైవేట్ చేయరు. కానీ సింగరేణి కాలరీస్ సంస్థకు కొత్తగా బొగ్గు గనులను కేటాయించరు. ఉన్న గనులు పోవు, మరి కొత్త గనులు రావు. ఈ పరిస్థితులలో సింగరేణి బొగ్గు గనులు ఎంత కాలం మనుగడలో ఉంటాయి అనే కోణంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

**ఇక రానున్న కాలంలో సింగరేణి 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ఉత్తదేనా ?**

ఈ లెక్కన సింగరేణి కాలరీస్ సంస్థలో ఇక రోజు రోజు ఉత్పత్తి సామర్థ్యం పెరగడం కాదు రోజు రోజుకు తగ్గిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ రెగ్యూలేటరీ అథారిటీ (ఎన్ఎండిఆర్ఎ) అని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఒక చట్టాన్ని కూడా తీసుకు వచ్చింది. ఈ రెగ్యులేషన్ ప్రకారం దేశంలో ఏ రాష్ట్రంలో భూగర్భ ఖనిజ సంపద కలిగి ఉన్న ఆ సంపదను దేశ ప్రజల అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఆ సంపదను తీసుకునే సర్వ అధికారాలు కేంద్ర ప్రభుత్వం కలిగి ఉంటుంది. అంటే తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు గనుల నిర్వహణ కోసం సింగరేణి సంస్థకు డైరెక్ట్‌గా ఇవ్వకుండా బహిరంగ వేలం వేసి అందులో నిర్ణయించిన ప్రకారం వేరే బొగ్గు ఉత్పత్తి సంస్థలకు అప్పగించే సర్వ అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి ఉంటాయి. అంటే రానున్న కాలంలో సింగరేణి కాలరీస్ సంస్థ మాయం అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జరిగితే అంతా జరిగిపోయాక ఇప్పుడు మన ఆందోళనలు ఎందుకు అని పరిశీలకులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. 2017లో మన పార్లమెంట్‌లో ఈ ఎన్ఎండిఆర్ఎ రెగ్యూలేషన్ వచ్చింది. ఆ రోజులలో మన తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంట్ సభ్యులుగా ఆనాడు బోయినపల్లి వినోద్ కుమార్, కల్వకుంట్ల కవిత, బాల్క సుమన్ తదితర ప్రముఖులున్నారు. ఒక పార్లమెంట్‌లో ఏదైనా ఒక చట్టం తీసుకు వచ్చే ముందు పార్లమెంట్ సభ్యులకు ఇరవై రోజుల ముందు ఆ బిల్లుకు సంబంధించిన వివరాలు ఇస్తారు. మరి మన తెలంగాణ పార్లమెంట్ సభ్యులు ఏ విధంగా స్పందించారు దానికి సమాధానం ఏమి వచ్చిందనేది ఆ పార్లమెంట్ సభ్యులు చెప్పాల్సిన అవసరం ఉంది.

## పేటలో "రియల్" పంచాయితీ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రముఖులు తాజాగా వెంచర్ వేసేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఈ సైట్‌లోకి చేరడానికి గానూ..,ప్రధాన అప్రోచ్ రోడ్ అనేది, ఈ తిరుమలనగర్ బ్లాకులోంచి మాత్రమే అందుబాటులో ఉన్నది. కొత్త వెంచర్ బ్లూప్రింట్‌లో కూడా సదరు డెవలపర్స్ ఇదే దారిని చూపించినట్లు గ్రామ పంచాయతి ధృవీకరించింది. ఐతే ఓ వ్యక్తి ఈ దారికి పెన్సింగ్‌వేసి మూసేయడంతో,,రాచూరి.సుబ్బారావు దీనిపై జిపి కార్యనిర్వాహణాధికారి హరికృష్ణకి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. తన కుమారుడు 2014లో వేసిన పాత వెంచర్‌లోనుంచి..,దీనికి పడమటి వైపు వేస్తున్న కొత్త వెంచర్‌లోకి దారిని ఇవ్వాల్సి ఉండగా, దీన్ని అన్యాయంగా మూసేశారని, అందువల్ల తక్షణం చర్యలుతీసుకుని దాన్ని తెరిపించి, కొత్త ప్రాజెక్ట్ డెవలపర్స్‌కి మేలు చేయాలని కోరారు. దీంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఐతే ఇది చిన్న విషయం కాదు. కోటానుకోట్ల టర్నోవర్ ఇందులో ఇమిడి ఉన్నది. పెట్టుబడులు పెట్టిన డెవలపర్స్ ఆర్ధిక ప్రయోజనాలు దెబ్బతినే ప్రమాదం ముంచుకొచ్చింది. దీనిపై లోతుగా అధ్యయనం చేస్తే, ఇందులో ఎన్నో ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తున్నాయి.

**ఇంతకుముందే రిజిస్ట్రేషన్ అయిందా ?**

ఎవరైతే తిరుమలనగర్ వెంచర్ నుంచి పడమటివైపు ప్రాజెక్ట్‌లోకి వెళ్ళకుండా దారిని మూశారో..,ఈ దారిపై ఆయనకు గతంలోనే రిజిస్టర్డ్ డాక్యుమెంట్ ఉన్నట్లు తెలుస్తున్నది. 2014లో తిరుమలనగర్ ఫేజ్–2 కి "టెంటెటివ్" జారీ అయిన సందర్భంలోనే దీన్ని సదరు వ్యక్తి కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత మాత్రమే "ఫైనల్ అప్రూవల్" రావడం జరిగింది. మరి ఒక వ్యక్తికి ఇంతకుముందే అమ్మేసిన స్థలాన్ని ఆరోజున 33 అడుగుల వెడల్పు రోడ్‌గా ఎందుకు అప్రూవ్ చేశారో ? నాటి డిటిసిపి అధికారులకే తెలియాలి. 8 ఏళ్ళపాటు ఈ డాక్యుమెంట్ వ్యవహారం బయటకు రాలేదు. పడమటి భాగాన అందమైన వెంచర్ అతి త్వరలో స్థానిక ప్రజలకు అందుబాటులోకి రానున్న తరుణంలో..,దానికి అయువుపట్టయిన రహదారికి ముళ్ళకంచెవేసి క్లోజ్ చేయడం గమనార్హం. ఇదే విషయమై ఫిర్యాదు దారుడు రాచూరి సుబ్బారావుతో కొందరు పత్రికలవారు మాట్లాడితే..,ఆయన మరిన్ని విషయాలు చెప్పారు. రిజిస్టర్డ్ డాక్యుమెంటు ఉన్నమాట నిజమేనని అంగీకరించారు. కాగా పడమటివైపు భూమిని కూడా డెవలెప్‌మెంట్‌కి ఇచ్చాను కాబట్టి, వారికి ఇందులోనుంచే దారి చూపాల్సి ఉన్నదని, దీని ఉత్తరం వైపునుంచి కొన్ని కారణాల వల్ల టిఎల్‌పి అప్రూవల్ రాదు కాబట్టి, తనకు ఈ దారిని సమకూర్చాల్సిన బాధ్యత ఉన్నదన్నారు. ఐతే ఇందులో కొన్ని ధర్మసందేహాలున్నాయి. తాజాగా మూయబడ్డ ఈ 33 అడుగుల రహదారిని, మంచో చెడో 2015లోనే అశ్వారావుపేట పంచాయతీ స్వాధీనపరచుకున్నది. ఈ కారణంగా ఈ ఇష్యూ పబ్లిక్ ఇష్యూనే. కాబట్టి పంచాయతీ వారు దాన్ని తెరిపించే ప్రయత్నం చేసినా..,అవతలి వ్యక్తికి రిజిస్టర్డ్ డాక్యుమెంటు ఉన్నది. దీంతో ఈఒకి కంచెపీకడం అంత తేలికకాదు. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలనే మీమాంశ ఎదురవుతున్నది. సింపుల్..,ఈ మొత్తం వ్యవహారంలో ఉన్న లోగుట్టు ఒక్కటే. కొత్త వెంచర్‌కి దారిలేకుండా చేస్తే..,ఎలాగైనా సదరు రిజిస్టర్డ్ డాక్యుమెంట్ హోల్డర్‌తో పనిపడుతుంది. ఏదో రేటుకి మాట్లాడుకోవడం మినహా మరోదారి లేదు. అదెలాగూ జరుగుతుంది. ఐతే సూదికోసం సోదికెళితే మరేదో జరిగిందన్నట్లుగా..,ఈ వివాదంతో కొత్త విషయం బయటపడింది. నిజానికి ఈ తిరుమలనగర్ వెంచర్‌లో కేవలం 48 ప్లాట్లకు మాత్రమే అప్రూవల్ ఉండగా, 50 స్థలాలను విక్రయించినట్లు తేలింది. తత్తిమా ఈ రెండు ఎక్కడినుంచి వచ్చాయో చూడాలి. అంతేకాదు..,గ్రామ పంచాయతీకి సమర్పించిన అధికారిక బ్లూప్రింట్‌కూ..,సబ్‌రిజిస్ట్రార్‌కి చూపించిన దానికీ చాలా వ్యత్యాసం ఉన్నదట. ఈరెండు రకాల ప్లాన్ల సంగతేందో లోతుగా విచారిస్తే తెలుస్తుంది. అంత ఓపిక ఇక్కడ ఏ ప్రభుత్వ శాఖకూ లేనేలేదు. అదలా నడిచిపోతుందంతే. కాకపోతే సందట్లో సడేమియాలా..,ఇంతకీ తిరుమలనగర్‌లో ఇచ్చిన గ్రీన్‌బెల్ట్ విస్తీర్ణమైనా సరిగా ఉందో లేదో ఈఒ సరిచూసుకుంటే మంచిది.

## కేటీపీఎస్ అధికారుల గుండెల్లో రైళ్లు...

(మొదటి పేజీ తరువాయి..)

ఎక్కించారనే విషయాలను తెలుపుతూ ప్రచరించడంతో సదరు అధికారుల గుండెల్లో గుబులు మొదలైనట్లు సూచనలు కనిపిస్తున్నాయి. అయితే ఈ వ్యవహారంతో పాటు గతంలో కేటీపీఎస్ ఏదో దశతో పాటు అన్ని దశల్లో జరిగిన సివిల్ పనులతో పాటు ఇతర పనుల అవినీతి, అక్రమాలు బయటపడే ప్రమాదం ఉందని, తీగె లాగితే డొంక మొత్తం కదులుతుందని సిబ్బంది, ఇతర అధికారులు చెప్తున్నారు. అయితే ఈ వ్యవహారంపై మరిన్ని విషయాలు చెప్పడానికి కొంత మందిఅధికారులు నోరువిప్పేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే తాజాగా ఈ నెల 9వ తేదీన కేటీపీఎస్‌లో టెండర్లను ఓపెన్ చేయగా ఇక్కడే ఒక పైరవీ కారుడు కేటీపీఎస్‌లో ఏడీఈ సివిల్‌గా విధులు నిర్వహిస్తూ తనకు అనుకూలమైన విజయవాడ ఏపీ జెన్కో కాంట్రాక్టర్‌ను రంగంలోకి దించి సివిల్ విభాగపు అధికారితో ఆ కాంట్రాక్టర్‌కు వారం క్రితం కేటీపీఎస్‌లో రిజిస్ట్రేషన్ చేయించి స్థానిక కాంట్రాక్టర్లను బెదిరించి రైల్వే టెండర్లు ఎస్ఈ, ఏడీఈకి అనుకూలమైన విజయవాడ వారికి వచ్చే విధంగా చేశారు. ఎవరికి అనుమానం రాకుండానే రెండు టెండర్లు లెస్ రేట్లకు కోట్ చేయించి ఏడీఈ అనుకున్న విధంగా ఈ పనులను వారికి అనుకూల వ్యక్తికి దక్కించారు. ఈ విధంగా చేసినందుకు లక్షల రూపాయలు చేతులు మారాయనే చెప్పవచ్చు. ఒకటి కాదు రెండు కాదు కేటీపీఎస్‌లో జరిగే సివిల్ పనులు, మరమ్మతు పనులు ఇలా అన్నింట్లో అధికారులు తమకు అనుకూలమైన వారికి పనులు అప్పగిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఏదిఏమైనా కేటీపీఎస్ ఉన్నతాధికారులు స్పందించి ఈ వ్యవహారంపై పూర్తి విచారణ జరిపితే మరిన్ని అవినీతి, అక్రమాలు బట్టబయలయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## సత్తుపల్లి రైల్వేలైన్‌ను సందర్శించిన దక్షిణమధ్య రైల్వే ఈడి

**సత్తుపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త :**

కొత్తగూడెం టూ సత్తుపల్లి వరకు బొగ్గు రవాణా కోసం రూ.1100 కోట్లతో నిర్మించిన సింగల్ రైల్వేలైన్ ట్రాక్ నిర్మాణ పనులను సికిందరాబాద్ దక్షిణమధ్య రైల్వే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అవినాష్‌కుమార్ మిశ్రా శనివారం సందర్శించి పరిశీలించారు. అనంతరం సమంతా కంపెనీ వారు నిర్మించిన సీహెచ్‌పీ పనులను బొగ్గు రవాణా రాక్స్‌కు సంబంధించిన వాటిపై అధికారులకు, సమంతా కంపెనీ ప్రతినిధులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. రైలు ద్వారా రవాణా చేసే బొగ్గు విషయంపై చర్యలు తీసుకోవాలని సమంతా కంపెనీ ప్రతినిధులకు ఈడీ అవినాష్ మిశ్రాసూచించారు. ఆయన వెంట సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే డివో ఎం సురేష్ రెడ్డి, కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, జేవీఆర్ ఓసీ పీవో ఎస్. వెంకటాచారి, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డిలు, ఎస్ఇ సివిల్ ఎండి బాషా, సమంతా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాలువలో పడి ఇద్దరు విద్యార్థులు గల్లంతు

(మొదటి పేజీ తరువాయి..)

శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సత్తుపల్లి కాకతీయ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న మండల పరిధిలోని కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన అవునూరి నాగ నరేంద్రరెడ్డి (19), అదే గ్రామానికి చెందిన హైదరాబాద్‌లో బీటెక్ చదువుకుంటున్న తల్లపురెడ్డి నరేంద్రరెడ్డి (20) ఇద్దరు మంచి స్నేహితులు. శనివారం మృతులలో ఒకరైన నాగ నరేంద్రరెడ్డి తండ్రి అయ్యప్పమాల ధరించడం శనివారం ఇరుముడి కార్యక్రమం ఉండటంతో కుప్పెనకుంట్లకు విచ్చేశారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం సాయంత్రం గం. 4.00ల సమయంలో మిత్రులు ఇద్దరు కలిసి తుమ్మలపల్లి సాగర్ కాల్వ వద్దకు చేరుకున్నారు. స్నానం చేస్తుండగానే గల్లంతయ్యారు. సమాచారాన్ని వీరిద్దరితో కలిసి స్నానానికి రావాల్సియున్న మరో యువకుడు ఆలస్యం రావడంతో అతను గుర్తించడంతో ఈ సమాచారం వెలుగులోకి వచ్చింది. వియం. బంజర్ ఎస్సై సూరజ్ సమాచారం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, గజ ఈతగాళ్ళను పిలిపించి, గాలింపు చర్యలు చేపట్టినా కాలువ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో, చీకటి పడటంతో మృతదేహాల ఆచూకి లభ్యం కాలేదు.

**సంఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే....**

కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు సాగర్ కాలువలో పడి గల్లంతైన విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వియం. బంజర్ ఎస్సై సూరజ్‌ను, మృతుడి తండ్రిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాలింపు చర్యలు తీసుకోవాలని, సాగర్ కాలువ ఇంజనీర్లతో మాట్లాడి ప్రవాహాన్ని తగ్గించేందుకు ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాత్రి సమయాల్లో బందోబస్తు ఏర్పాటు చేస్తామని, మృతదేహాలు వెలికివస్తే పెనుబల్లి వైద్యశాలకు తరలిస్తామని, అలాగే కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన కొందరు యువకులు రాత్రి సమయంలో ఇక్కడే ఉండేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యేతో పాటు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, నీలాద్రి దేవస్థాన చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కుప్పెనకుంట్ల సర్పంచ్ ఆళ్ళ అప్పారావు, ఆవిటి మారేశ్వరరావు, భద్రారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమికి హద్దుల గుర్తింపు

### వార్తకు స్పందన

**ప్రభాతవార్త ప్రతినిధి– వరంగల్:**



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మహబూబాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన సర్వే నెంబర్ 215 ప్రభుత్వం భూమిపై రియాల్టర్ల కన్ను పడిందని వార్త పత్రికలోప్రచురించగా విచారణ చేపట్టిన తమసీల్దార్ డివిఎస్ వెంకన్న సర్వే చేసి ప్రభుత్వ భూమిని తెలడంతో నిర్ధారించిన తహసీల్దార్ వెంకన్న శుక్రవారం రోజున ఇట్టి స్థలం ప్రభుత్వ భూమి ఎవరైనా అమ్మిన కొన్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేందర్, విఆర్ఏలు రవి, అవోక్, ఖాసీం, నాగరాజు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుంది

**వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**హసన్‌పర్తి నవంబర్19 ప్రభాతవార్త:**

దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడేది టీఆర్ఎస్ ఏకైక ప్రభుత్వమేనని వరంగల్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 76మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు సుమారు 76లక్షల రూపాయలు, సిఎం రిలీఫ్ ఫండ్ 14మంది లబ్దిదారులకు 464000విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని, కళ్యాణ లక్ష్మి, షాదీముబారఖ్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాల ఆడపిల్లలకు పెండ్లి హారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే టీఆర్ఎస్ ల్యోమని ఈ సందర్భంగా తెలిపారు.

# రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన బ్రహ్మచారి

<u>*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*</u>

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి భద్రాచలం కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చర్ల మండలం మేడుగా అంగన్వాడీ టీచర్ జ్యోతికి, ఆమె భర్త త్యాగడ గ్రామపంచాయతీ వర్కర్ మనకం త్రిమూర్తులు త్వరగా కోలుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆకాంక్షించారు. రోడ్డు



ప్రమాదంలో కుటుంబం మొత్తం జ్యోతి, త్రిమూర్తులు, వారి కుమారుడు తీవ్రంగా గాయపడ్డారని సిఐటియు, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆ కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో తేగడ ఆరో కొత్తగూడెం సర్కిల్‌లకు చెందిన యూనియన్ సభ్యులు జ్యోతి కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం.విజయశీల, చర్ల ప్రాజెక్టు నాయకురాళ్లు కమల, మనోహర్, అనసూయ, పుష్ప, లక్ష్మి, రాణి, నరసమ్మ, సుభద్ర, సుహాసిని పాల్గొన్నారు.

## 6వ రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థుల ఉత్తమప్రతిభ

<u>*గుండాల, ప్రభాతవార్త :*</u>

స్థానిక గిరిజన గురుకుల జూనియర్ కళాశాల ( బాలుర ) విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచడంతో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జి హరికృష్ణ వారిని శనివారం అభినందించారు. ఆదిలాబాద్ జిల్లాలోని లాల్ టెకెడిలో ఈ నెల 12 నుండి 15 వరకు 6వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలైన అండర్-19 వాలీబాల్‌ల్లో మొదటి బహుమతి, అండర్-17లో ద్వితీయ బహుమతి, కబడ్డీ అండర్- 19లో ద్వితీయ బహుమతి, అండర్-17 షాట్‌పుట్‌లో కొమరం విఘ్నేశ్, డిస్క్‌త్రోలో వి శివ, రిలేలో బి విజయ్‌లు గోల్డ్‌మెడల్స్ సాధించారని ప్రిన్స్‌పాల్ ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం ప్రిన్స్‌పాల్ హరికృష్ణ మాట్లాడుతూ విద్యలోనే కాకుండా క్రీడల్లో సైతం విద్యార్థులు రాణించాలని ఉన్నత శిఖరాలు అవరోధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని



అన్నారు. వివిధ క్రీడల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంలో పిడిలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, పి.ఈ.టి బుచ్చయ్యలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ఉత్తమప్రతిభ కనబరచడంతో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, జి రమేశ్,ఉపాధ్యాయ,సిబ్బంది అభినందించారు.

# సత్యనారాయణ వ్రతాలు..అయ్యప్పలకు అన్నదానం

<u>*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*</u>

ఇల్లెందు పట్టణంలో కార్తీక మాసంను పరస్కరించుకుని భక్తులు సత్యనారాయణ వ్రతాలను, అయ్యప్ప పడిపూజలను ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. ప్రతి యేటా ఇల్లెందు ప్రాంతంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించడంతో పాటు అయ్యప్పలకు భిక్షలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. కార్తీక మాసం పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఇల్లెందు పట్టణ వ్యాప్తంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకుంటున్నారు. అంతే కాకుండా ప్రత్యేకంగా అయ్యప్పలను ఆహ్వానిస్తూ



భిక్షలను సైతం ఏర్పాటు చేసి అన్నదాన ప్రభువులుగా మారుతున్నారు. శనివారం పట్టణంలోని చుందు రవికుమార్(వాసవి రవి) స్వగృహంలో సత్యనారాయణ వ్రతాన్ని జరుపుకోవడంతో పాటు అయ్యప్పస్వామి మాలధారులకు భిక్షను ఏర్పాటు చేశారు. వ్రతం అనంతరం గురుస్వామి ఏటూజడ్ శ్రీనివాస్, అయ్యప్పలు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి భజనా కార్యక్రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతియేటా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించి స్వాములకు బిక్షను ఏర్పాటు చేస్తుండటంతో మా కుటుంబం ఎంతో సంతోషంగా ఉంటుందని సత్యనారాణస్వామి, అయ్యప్పస్వామి ఆశీర్వాదాలు ఎల్లప్పుడు తమకు ఉంటాయని తెలిపారు.

## మాజీ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి చిన్న రామలింగయ్య



<u>*కామేపల్లి, ప్రభాతవార్త:*</u>

ఊట్కూరు మాజీ సర్పంచ్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి చిన్న రామలింగయ్య శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. బాధిత కుటుంబీకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కథనం మేరకు ఇలా ఉన్నాయి....గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందాడు.కుటుంబ యజమాని మృతితో బాధిత కుటుంబీకులు బోరున విలపించారు.ం ామలింగయ్య మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, సీపీఐ జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మం, ఏపూరి లతాదేవి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి మహేంద్రకుమార్, ఎంపీటీసీ సభ్యురాలు ఏపూరి హేమమాలిని, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, చిగురు ప్రభాకర్, కుర్ర భాస్కరరావు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, రాజకీయ పక్షాల నాయకులు కొనకంచి శంకర్రావు, ఏపూరి పాపారావు, కొంగర ర ం గా రా వు , జి.బుచ్చి రాములు, [illegible] గ్రా మ స్తు లు, రాజకీయ పక్షాల శ్రేణులు తదితరులు తీవ్ర సంతాపాన్ని వారి కుటుం బాలనికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.రామలింగయ్య మృతి తీరనిలోటని, వారి సేవలు మరువలేనివని అన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి...

<u>*కామేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:*</u>

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 105వ,జయంతి వేడుకలను కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ...దేశంలో ప్రధాన మంత్రి పదవి చేపట్టిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకొచ్చి, గరీబ్ హాటావో నినాదంతో, బడుగు బలహీన వర్గాలకు, అభివృద్ధి కొరకు పాటుపడి, బ్యాంకులను జాతీయ కారణం చేసి దేశం కొరకు ప్రాణత్యాగం చేసిన వీరవనితగా, ఎస్టీ రిజర్వేషన్, అనేక సంక్షేమ పథకాలు చేపట్టి పేదవారికి ఇందిరమ్మగా అవతరించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, సీనియర్



కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలునాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, పాత లింగాల సర్పంచ్ కిన్నెర నాగయ్య, ఉప సర్పంచులు అజ్మీర లక్ష్మణ్, భూక్యా సునీతశ్రీరాములు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బానోత్ దేవ్‌సింగ్, కమటం వెంకటేశ్వర్లు, తంగిళ్ళపల్లి తిరుపతయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు గండు సాగర్, అజ్మీర శివ, మాలోత్ భావసింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్, దొడ్డ వేణు, బత్తుల ఉపేందర్, భూక్యా సీతారాములు, లావుడ్యా వినోద్, అజ్మీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇల్లెందులో దిష్టిబొమ్మ దహనం



<u>*ఇల్లెందు, ప్రభాతవార్త :*</u>

నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ దాడిని నిరసిస్తూ శనివారం పట్టణంలో బీజేపీ రాస్తారోకో నిర్వహించి, దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని, అటువంటి పద్దతిని పక్కకు పెట్టి టీఆర్ఎస్ బౌతిక దాడులకు పాల్పడటం, ఇళ్లను ద్వంసంచేయడం లాంటి సంస్కృతికి నాంది పలకడం చేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయాన్ని రాజకీయంగా ఎదుర్కోవాలని, ఇలాంటి చర్యలకు ఉసికొల్పడం పిరికిపంద చర్య అని విమర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బలగాని గోపికృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ రాంచందర్‌నాయక్, నాయకులు మావునూరి మాధవ్, శివకుమార్ ఖండేల్వాల్, మిరియాల వెంకటేశ్వర్లు, దోమల మహేష్, జరుపుల రాంచందర్, సుచిత్రా, జమునారెడ్డి, బొజ్జ విజయ్‌కుమారి, మురళి, సందీప్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లో చేరిక



<u>*ఇల్లెందు, ప్రభాతవార్త :*</u>

కాంగ్రెస్ ఎస్టీ సెల్ టేకులపల్లి మండల అధ్యక్షుడు ఎనగంటి అర్జునరావు, ఎనగంటి రవికాంత్‌లు శనివారం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయంలో వారిద్దరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ టేకులపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్, బోడ బాలు, ఉపాధ్యక్షుడు చీమల సత్యనారాయణ, శివకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు భూక్య బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్వార్టర్లో చోరీ



<u>*ఇల్లెందు, ప్రభాతవార్త :*</u>

ఇల్లెందు పట్టణంలోని సింగరేణి క్వార్టర్లో శనివారం మధ్యాహ్నం ఛోరీ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణిలో ఎస్అండ్‌పీసీగా పనిచేస్తున్న ఉద్యోగి లింగాల విమలమ్మ నివాసముంటున్న ఓల్డ్ ఎస్డీ క్వార్టర్ నెంబర్ 144 ఇంట్లో ఛోరీ జరిగింది. విమలమ్మ ఉదయం ఎనిమిది గంటలకు విధులకు వెళ్లి మధ్యాహ్నం భోజనానికని ఒంటి గంటకు ఇంటికి చేరుకొని చూడగా, తాళం పగలగొట్టి తలుపు తెరిచి కనిపించింది. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా, ఇంట్లోని బీరువాను కూడా దుండగులు పడగలగొట్టి అందులోని నగదు రూ.10 వేలు, నాలుగు తులాల బంగారు ఆభరణాలు అపహరించినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. గతంలో కూడా ఇదే ఇంటిలో విధులకు వెళ్లిన సమయంలో తాళం పగలగొట్టి దొంగలు అపహరించారని ఆమె భోరున విలఫించారు. ఇల్లెందు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




## సాయి మందిరంలో సామూహిక సాయి వ్రతములు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరంలో కార్తీకమాసం పురస్కరించుకుని సామూహిక సాయి సత్య వ్రతములు నిర్వహించామని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. మహిళలు విశేషంగా ఈ వ్రతం ఆచరించారు. అనంతరం వ్రతంలో పాల్గొన్న భక్తులకు, సాయి మాల ధరించిన స్వాములకు శాయిలి లీలాకుమారి అన్నదానం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శాయిలి లీలా కుమారి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టీఎస్ టీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో టీఎస్ టీటీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్యా మోహన్ రాథోడ్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అజ్మీరా బాలాజీ, ప్రధాన కార్యదర్శిగా నునావత్ మంగీలాల్, మండల కోశాధికారిగా రవి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బానోత్ కృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు బానోత్ రాములునాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శంకర్‌నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా కిషన్‌నాయక్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సభ్యులు హాజరయ్యారు.

## మిర్చి పంటలో నానో యూరియా అవగాహన సదస్సు

చర్ల ప్రభాతవార్త:




చర్ల మండల కేంద్రంలో ఐఎఫ్ఎఫ్‌సీఓ కంపెనీ వారి ఆధ్వర్యంలో నానో యూరియాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె కొత్తగూడెం శాస్త్రవేత్తలు లక్ష్మినారా యణమ్మ మాట్లాడుతూ.. మిర్చి పంటలో వివిధ రకాల చీడలపై తీసుకోవలసిన జాగ్రత్తలు, సక్య రక్షణ చర్యలు గురించి వివరించారు. అలాగే ఐఎఫ్ఎఫ్‌సీఓ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ ప్రపంచంలోనే మొట్టమొదటి నానో యూరియా గురించి పూర్తి వివరాలు, సాగరిక గోల్డ్ వాడకంపై లాభలు పూర్తిగా వివరించారు. ఐఎఫ్ఎఫ్‌సీఓ రైతుల సహకర షంస్థ, ఐఎఫ్ఎఫ్‌సీఓ ఎరువుల వాడిన రైతులకి ఉచిత భీమా లభిస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శివ, ఐఎఫ్ఎఫ్‌సీఓ ఫిల్డ్ మేనేజర్ నాగార్జున, మండల వ్యవసాయ అధికారి శివరామ్‌ప్రసాద్, డివిజన్ ఆర్మ్ చైర్మన్ పోలిన రామచంద్రరావు, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కోసరాజు, మిర్చి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములు సర్వే చేసి పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలో నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో పోడు రైతుల కార్యక్రమంలో వ్యకస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. నాయకపోడులు గత 30 సంవత్సరాల నుండి సాగుచేసుకుంటున్న పోడు భూమి నుండి ఫారెస్ట్ అధికారులు నాయకపోడులను ఎస్‌టికి చెందిన వారిని తరిమేసి మొక్కలు వేసి భూమి లేకుండా చేసిన ఫారెస్ట్ అధికారులు తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీ గిరిజనులకు ఎస్టీలకు సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని నిర్ణయిస్తే ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు వారి భూములను సర్వే చేయకుండా భూముల్లోకి పోతే క్రిమినల్ కేసులు పెడతామని బెన్వర్ కేసులు పెడతామని బెదిరించడం సరైన పద్ధతి కాదని, దీని వల్ల దిక్కు తోచని స్థితిలో గిరిజనులు భయ భ్రాంతులకి గురవుతున్నారు.



అందుకోసం పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధికారులను కోరుతున్నామని, ప్రభుత్వం గిరిజనులకి పట్టాలు ఇవ్వకపోతే ప్రభుత్వంపై వ్యతిరేకత గిరిజనులతో పెరుగుతుందని అది రానున్న కాలంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసే పరిస్థితి కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల వరప్రసాదం, బోరం శిరీష, సంగం కృష్ణవేణి, యాటకానీ జయ, చిక్కాల కన్నయ్య, పసుల సాంబ, చింతల రాజు, బోరం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు ఎన్‌హెచ్‌టీఎస్ మొబైల్ యాప్‌పై శిక్షణ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐసిడిఎస్ ప్రాజెక్ట్ బూర్గంపహాడ్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బూర్గంపహాడ్ మండలంలోని అంగన్వాడీ టీచర్లకు ఎన్‌హెచ్‌టీఎస్ మొబైల్ ఆప్లికేషన్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ప్రమీల మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లోనే అంగన్వాడీ టీచర్లు ప్రతిరోజు అటెండెన్స్ వెయ్యాలని, పిల్లల ఎత్తు, బరువులు, గర్భిణీలు, బాలింతల నమోదు, పోషకార నమోదు చేయవలసిందిగా టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఏసీడీపీఓ సీతారాములు, సూపర్వైజర్స్ సుశీల, రాజేశ్వరి, సక్కుబాయి, పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శంకర్, మండల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ము గూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.శ్రీని వాసరావు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. టాయిలెట్స్‌ల చుట్టూ ఉన్న మొక్కలను తొలగించారు. ప్రతి శనివారం కళాశాల పరిసరాలను పరిశుభ్రపరిచేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వై.మల్లికార్జునరావు, పీ.శ్రీనివాసరావు, పీ.వినయ్‌కుమార్, కే.శ్రీనివాసరావు, డి.రామకృష్ణ, కే.నరెన్, జీ.శోభన్, పాల్గొన్నారు.

## హెచ్‌జడీఎస్‌లో చుకుముఖి సైన్స్ పోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ జన విజ్ఞాన వేదిక సమగ్ర శిక్షణ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో చెకుముఖి సైన్స్ టెస్టులను శనివారం పాఠశాల పాఠశాల విద్యార్థులకు నిర్వహించారు. తొలుత చెకుముఖి సైన్స్ సంబురాలు 2022 వాల్‌పోస్టర్‌లను పాఠశాల హెచ్‌ఎం అపకా శంకర్, ఎస్‌ఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్ అహ్మద్‌లు ఆవిష్కరించారు. చెకుముఖి పరీక్షల ద్వారా విద్యార్థులలో ప్రశ్నలు, జవాబులు తెలుసుకుని పోటీ పరీక్షలలో హాజరయ్యే విధానంపై అవగాహన కలుతుందని వారు తెలిపారు. మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో ఈ చెకుముఖి సైన్స్ పోటీలు జరుగుతాయని హెచ్‌ఎం శంకర్ తెలిపారు.

## ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా ప్రదర్శన

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా సారపాక మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్, వావ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సారపాక సెంటర్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో మరుగదొడ్లు వాడండి, బహిరంగ ప్రదేశాలకు వెళ్ళకండి అని ప్రచారం చేశారు. పంచాయతీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ టాయిలెట్స్‌డే సందర్భంగా స్వచ్ఛత రన్, ప్రతిజ్ఞ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




ప్రపంచ టాయిలెట్స్ డే సందర్భంగా మండలంలోని ప్రగళ్ళపల్లి గ్రామపంచాయతీ సున్నంబట్టి గ్రామంలో శనివారం స్వచ్ఛతరన్ మరియు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీవో ముత్యాలరావు, గ్రామపంచాయతీ సర్పంచ్ జుంజురి లక్ష్మీ ఆద్వర్యంలో గ్రామంలో స్వచ్ఛత రన్‌ను నిర్వహించారు. ఎఫికార్ మరియు యునిసెఫ్ సంస్థల సహకారంతో నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపికార్ ప్రాజెక్టు ఆఫీసర్ రావూరి సురేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి వీ.రాజరాజేశ్వరి, ఎపికార్ సంస్థ వాలంటీర్లు సీతారామరాజు, జ్యోతి, జంపన్న, బైరాగుల పాడు హెచ్‌ఎం సోందె కృష్ణర్జునరావు, వివోప రేఖ, ఐకేపీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో స్వచ్ఛత ప్రతిజ్ఞ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ మడి రాజేష్ గ్రామస్తులతో స్వచ్ఛత ప్రతిజ్ఞను నిర్వహించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, మరుగుదొడ్డి, తడి, పొడి చెత్త, వేరువేరుగా బుట్టల ద్వారా పంచాయతీ ట్రాక్టర్‌కు అందించడం గురించి చర్చించారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛత రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో.ఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్ అహ్మద్, వార్డుమెంబర్లు బైరెడ్డి సతీష్, చిన్నక్క, సరోజిని, అంగన్‌వాడీ టీచర్ కమలాదేవీ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.




## సైన్స్‌ఫెయిర్‌లో ప్రతీ విద్యార్థి పాల్గొనాలి

### - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*

ఈ నెల 24, 25, 26 తేదీల్లో ఇల్లెందులో జరిగే జిల్లాస్తాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతీ విద్యార్థి తప్పక పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి వైజ్ఞాన ప్రదర్శన కమిటీ సమావేశంలో మాట్లాడుతూ... పిల్లల్లో వైజ్ఞానిక దృక్పదాన్ని పెంపొందించేలా ప్రదర్శన ఉండాలని, ప్రదర్శనలో పాల్గొన్న ప్రతీ విద్యార్థిని ప్రోత్సహించాలని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనకు జరిగే ఏర్పాట్లలో ఎటువంటి



లోటుపాట్లు లేకుండా చూడాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో సోమశేఖరశర్మ, సెక్టోరియల్ అధికారులు నాగరాజుశేఖర్, సైదులు, సతీష్, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, కమిటీ సభ్యులు జగన్‌మోహన్‌రాజు, శ్రీదేవి, సాయికృష్ణలు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*



గ్రంథాలయ వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో జూనియర్ కాలేజీ పీడీ సముద్రాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఉరుకుల పరుగుల జీవితాన్ని నెగ్గుకు రావాలని, గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేసేలా వారోత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జరిగిన క్రీడా పోటీలను జిల్లా శాఖ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ పాల్గొని ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్‌లో జరిగే వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు వరలక్ష్మి, మణిమృదుల, నవీన్‌కుమార్, మధుబాబులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఇందిరాగాంధీ జయంతి

*పాల్వంచ టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. దమ్మపేట సెంటర్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు ఎడవల్లి కృష్ణ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, జలీల్, చాంద్‌పాషా, బీఎన్ చారీ, అనుదీప్, భానుతేజ, కట్టా సోమయ్య, గుండా శ్రీను, వీరయ్య చౌదరి, బద్ది కిషట్రర్, రాము నాయక్, చంద్రగిరి సత్యనారాయణ, లోగాని మురళీ, దేవీలాల్, బ్యాంకు చారీ, మల్లం వెంకన్న, శెట్టిపల్లి వెంకట్‌లు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఖలీల్‌పాషా

*పాల్వంచ టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*

జిల్లా వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా షేక్ ఖలీల్‌పాషా నియమితులయ్యారు. ఖలీల్‌పాషా నియామకం పట్ల అభిమానులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడానికి తనకు సహకరిస్తున్న కార్యకర్తలకు తనపై నమ్మకం పెంచుకొని ఇంత బాధ్యతను అప్పగించిన షర్మిలకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.



## సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణపై అవగాహన సదస్సు

*కొత్తగూడెం, నవంబర్ 19 - ప్రభాతవార్త:*




జిల్లా కేంద్రంలోని డీఆర్‌డీవో సమావేశ మందిరంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ పథకంపై అవగాహన సదస్సును నిర్వహించారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ పథకాల ద్వారా పొందే రాయితీలు, బ్యాంకు రుణాలు పొందడానికి కావాల్సిన అర్హతల గురించి సంక్షిప్తంగా వివరించారు. డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీపీవో అభిమన్యుడు, ఎల్‌డీవో రామిరెడ్డి, డీపీఆర్‌వో శ్రీనివాసరావు, ఏజీఎం యుబీఐ రాజశేఖర్, డీఐసీ జీఎం సీతారాం, కేవీఐబీ ఆర్‌వో సైదాలు పాల్గొన్నారు.

## ప్రతీ నియోజకవర్గంలోని ఒక ఉపాధి హామీ నర్సరీలో పండ్ల మొక్కల పెంపకం

*కొత్తగూడెం, నవంబర్ 19 - ప్రభాతవార్త:*

ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ప్రతీ నియోజకవర్గంలోని ఒక ఉపాధిహామీ నర్సరీలో పండ్ల మొక్కల పెంపకం చేపట్టనున్నట్లు జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న అన్నారు. ఉద్యాన సంచాలకులు హనుమంతరావు మార్గదర్శకంలో ప్రతీ నియోజకవర్గంలో ఒక పంచాయతీ నర్సరీలో గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా విత్తనపు మొక్కలకు బదులుగా అంటుకట్టిన పండ్ల మొక్కలను గ్రామ పంచాయతీ నర్సరీలో పెంచి ఉద్యానశాఖ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంటుకట్టినపండ్ల మొక్కలు, పంపిణీ నియోజకవర్గానికి ఒకనర్సరీలో పండ్ల మొక్కలైన జామ, డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, సీతాఫలం, కొబ్బరి, అంజూర, ద్రాక్ష, సపోటా, పాషన్ ఫ్రూట్, మామిడరి మొక్కలు పెంచి ప్రతీ ఇంటికి ఇచ్చే ఆరు మొక్కలలో, పండ్ల మొక్కలను అంటుకట్టి ఇవ్వడం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలో 17 రకాల పండ్ల మొక్కలు అంటుకట్టి పెంచి పంచాయతీలోని ప్రతీ ఇంటికి ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వో కిషోర్, దుర్గారావు, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని పందుల రహిత మున్సిపాలిటీగా మార్చేందుకు చర్యలు

*కొత్తగూడెం, నవంబర్ 19 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపాలిటీని పందులు రహిత మున్సిపాలిటీ మార్చడంలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ నవీన్‌కుమార్ మున్సిపల్ పరిధిలోని వార్డుల వారీగా శనివారం పందులను పట్టించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ... జనావాసాల్లో పందుల సంచారం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పట్టణానికి , జనావాసాలకు దూరంగా పెంచుకోవాలని, పలుమార్లు పందుల పెంపకం దారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వీరభద్రాచారీ, జవాన్లు నవీన్, నరసింహా, లక్ష్మణ్, రవి, హరిలు పాల్గొన్నారు.



## ఐసీఐసీఐ జాబ్‌మేళాలో ఆరుగురు అభ్యర్థుల ఎంపిక

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*



స్థానిక ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో ఐసీఐసీఐ బ్యాంకు అసోసియేషన్ విత్ ఎన్ఐఐటీ ద్వారా జరిగిన జాబ్ మేళాకు 165 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొని వివిధ సామర్థ్య పరీక్షలు ఎదుర్కొని ఫైనల్ రౌండ్‌కు ఆరుగురు అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ఎంపికైన వారికి డీఎస్పీ వెంకటేశ్వరబాబు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. డైరెక్టర్ రామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ నయీంపాషా, ఎన్ఐఐటీ బాధ్యులు నానాజీ, ప్రదీప్ అర్షద్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సులేమాన్, రమేష్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌తో విప్ రేగా కాంతారావు ప్రత్యేక భేటీ

*కొత్తగూడెం, నవంబర్ 19 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌తో శనివారం తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఇతర మౌలిక వసతుల కార్యక్రమాలపై సుధీర్ఘంగా చర్చించారు.



# దేశాభివృద్ధిలో బొగ్గు రంగానికి కీలకపాత్ర

## - 2030 నాటికి 1500 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి



కొత్తగూడెం, నవంబర్ 19 - ప్రభాతవార్త: భారతదేశం ప్రగతి పథంలో దూసుకుపోతున్న నేపద్యంలో బొగ్గు ఇంధనర వాడకం విస్తృతంగాపెరిగిందని, 2030 నాటికి 1500 మిలియన్ టన్నుల బొగ్గు అవసరమవుతుందని, మారిన పర్యావరణహిత చట్టాల నేపద్యంలో ప్రకృతికి, ప్రజలకు హాని కలగని విధంగా బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన బాధ్యత మైనింగ్ సంస్థలపై ఉందని డైరెక్టర్లు చంద్రశేఖర్, సత్యనారాయణరావులు ఉద్ఘాటించారు. కొత్తగూడెంలో తొలిసారిగా శనివారం మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సింగరేని చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహాజంచిన జాతీయ స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మైనింగ్ రంగ సుస్థిర అభివృద్ధికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం అనే అంశంపై నిర్వహించిన సదస్సులో వారు ప్రసంగించారు. ఇప్పటి వరకు మైనింగ్ ప్రక్రియ భూమి పొరలను పేల్చడం ద్వారా నిర్వహిస్తున్నామని, దీనివల్ల పర్యావరణానికి, ప్రజలకు కలుగుతున్న నష్టాన్ని నివారించే చర్యలు చేపడుతున్నప్పటికీ ఇవి సరిపోవని, పూర్తి పర్యావరణహిత మైనింగ్ కోసం అవసరమైన ఆధునిక సాంకేతికతను రూపొందించడం, అమలు పర్చడం చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూధన్, నరసింహారావు, సునీల్‌వర్మ, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ 105 జయంతి



కొత్తగూడెం టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గంలోని సూపర్‌బజార్ సెంటర్‌లో భారతదేశ మొట్టమొదటి ఏకైక మహిళా తొలి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఎడవల్లి మాట్లాడుతూ... జవహర్‌లాల్ నెహ్రు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో జీతం లేకుండా ఆయన వద్ద కార్యదర్శిగా పనిచేశారని, తండ్రి మరణం తర్వాత రాజ్యసభకు ఎన్నికయ్యారని, బ్యాంకులు జాతీయం చేయడం, ఎస్సీ,ఎస్టీలకు భూమి పంపిణీ చేసిన యోధురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, త్యాగరాజన్, ఆల్బర్ట్, కాలం నాగభూషణం, కొప్పుల రమేష్, సుబ్బరెడ్డి, కొలిపాక సత్యనారాయణ, జక్కుల శ్రీనివాస్, వాలి, చందక్రళ, చారీ, నాగేశ్వరరావు, ఫక్రుద్దీన్, భూక్యా శ్రీనివాస్, ఫైజుద్దీన్, రాంమూర్తి, రేవు దామోదర్, సద్దాం హుస్సేన్, పవన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఆపాలి



కొత్తగూడెం, నవంబర్ 19 - ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఆపాలని, దేశ వ్యాప్తంగా బొగ్గుగనుల కాంట్రాక్టీకరణకు స్వస్తి పలకాలని, దేశంలోని పరిశ్రమల్లో పెట్టుబడుల ఉపసంహరణ, 11వ వేతన ఒప్పందం త్వరితగతిన పూర్తి చేసి అమలు చేఉయాలని బీఎంఎస్ జాతీయ కార్యదర్శి పి.మాధవ్‌నాయక్ అన్నారు. ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద జాతీయ బొగ్గు పరిశ్రమల బీఎంఎస్ ఇంచార్జి, జేబీసీసీఐ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి నేతృత్వంలో జరిగిన బీఎంఎస్ ధర్నాలో దేశంలోని అన్ని బొగ్గు పరిశ్రమల నుంచి సుమారు ఆరువేల మంది కార్యకర్తలు, దేశంలోని వివిధ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వేల మంది కార్యకర్తలు పాల్గొని భారీ ప్రదర్శన నిర్వహించారు. సీఎంపీఎఫ్ అమలు చేయాలని, పీఎంపీఎఫ్‌లో రూ.728 కోట్ల కుంభకోణంపై దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆ డబ్బులు తిరిగి సీఎంపీఎఫ్ ఖాతాలో జమచేయాలని కోరారు. పవర్‌కుమార్, ప్రభాకర్‌రావు, సంగం చందర్, జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, కే.మోహన్, ఐ.నాగేశ్వరరావు, వీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జిల్లాకు సీఎం కేసీఆర్

## - కలెక్టరేట్, బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవం



కొత్తగూడెం, నవంబర్ 19 - ప్రభాతవార్త: త్వరలో సీఎం కేసీఆర్ జిల్లా పర్యటనకు వస్తారని, కలెక్టరేట్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు ప్రారంభోత్సవం చేయనున్నారని జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని రైటర్‌బస్తీ ఎల్ఐసీ కార్యాలయం పక్కన నూతనంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. కేసీఆర్ ఆదర్శంతమైన పాలనలో చరిత్రలో నిలిచిపోతుందని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేస్తుందని అన్నారు. జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పీఏలు చందా హరికృష్ణ, మహేశ్వరం సాయినాథ్, కర్నె మురళి, బీఆర్ఎస్ నాయకులు అన్వర్, యాంపాటి సందీప్‌రెడ్డి, సుగ్యాల శ్రీకాంత్, ఎండీ ఆదాం, గుమ్మడెల్లి సాయిలు పాల్గొన్నారు.




# మంగలబోడులో వైద్య శిబిరం

చంద్రుగొండ, నవంబర్ 19 - ప్రభాతవార్త:



మండలంలోని మద్దుకూరు మైగ్రేషన్ ఏరియా మంగలబోడులో ఎర్రగుంట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. గర్భిణీలకు పరీక్షలకు చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. అదే విధంగా చిన్నారులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. పసిపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ నాగేశ్వరరావు, ఏఎన్ఎం సుశీల, భవాని, హెల్త్ అసిస్టెంట్ రాందాస్, కోటేశ్వరరావు, ఆశాలు రాములమ్మ, వెంకటలక్ష్మి, నారాయణమ్మలు పాల్గొన్నారు.

# సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన

చుంచుపల్లి, నవంబర్ 19 - ప్రభాతవార్త:



మండలంలోని చుంచుపల్లి తండా పంచాయతీలో ఎంపీపీ బాదావత్ శాంతి మండల పరిషత్ నిధుల నుంచి మూడు లక్షల రూపాయలతో 150 మీటర్ల డ్రైన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపీడీవో రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఆరీఫ్‌ఖాన్, ఉప సర్పంచ్ శ్రీహరి, వార్డు మెంబర్లు రాజ, బాబులాల్ పాల్గొన్నారు.

# 2016 వికలాంగుల హక్కుల చట్టంపై అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించాలి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త: 2016 వికలాంగుల హక్కుల చట్టంపై అన్ని శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని టీవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుండపనేని సతీష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ, వృద్ధ సంక్షేమ శాఖ కమిషనర్ శైలజతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని సమస్యల వినతి పత్రాన్ని అందించారు. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కఠినంగా అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి దివ్యాంగుల సంక్షేమ శాఖను వేరుచేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ సంస్థల్లో సైతం ఐదు శాతం ఉద్యోగాలు దివ్యాంగుల కేటాయించేలా చర్యలు తీసుకోవాలని పెట్రోల్‌తో నడిచే బండి కేవలం చదువుకునే దివ్యాంగులకే కాకుండా స్వయం ఉపాధి పొందుతున్న వారికి కూడా ఇవ్వాలని కోరారు. జన్ను రాజు పాల్గొన్నారు.



# ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



**కొత్తగూడెం, నవంబర్ 19 - ప్రభాతవార్త:** ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు ఘనంగా చేయాలని కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. ముక్కోటి మహోత్సవాలు నిర్వహణలో శాఖలు వారీగా చేపట్టాల్సిన పనులపై శనివారం కలెక్టరేట్ సమావేశ ఎమందిరంలో సమీక్షా సమావేశం నిర్వహజంచారు. కరోనా వల్ల రెండు సంవత్సరాలు ముక్కోటి ఉత్సవాలు నిర్వహించుకోలేక పోయామని, 2023 జనవరి 1,2 తేదీల్లో వచ్చినందున రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని ఏర్పాట్లు ఘనంగా చేయాలన్నారు. శ్రీరామనవమి మహోత్సవాలపై భక్తుల నుంచి దీవెనలు వచ్చాయని, అదే స్ఫూర్తితో భక్తుల మన్ననలు పొందే విధంగా ఎలాంటి లోటుపాట్లు రాకుండా ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేఉయాలన్నారు. డిసెంబర్ 26వ తేదీ వరకు కేటాయించిన విధులు పూర్తి చేసేందుకు అధికారులకు కేటాయించిన విధులపై దిశానిర్దేశం చేశారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న వంద మరుగుదొడ్లకు అధనంగా మరో వంద మరుగుదొడ్లు ఏర్పాటుతో పాటు మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈవో శివాజీ, డీపీవో రమాకాంత్, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో మధుసూదన్‌రాజు, రోడ్లు భవనాల శాఖ ఈఈ భీమ్లా, డీఎంహెచ్‌వో దయా నందస్వామి, ఆస్పత్రుల సమన్వయ అధికారి రవిబాబు, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్‌ఈఈ రాంప్రసాద్, భద్రాచలం ప్రత్యేక అధికారి నాగలక్ష్మీ, డీఆర్‌డీవో అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు స్వర్ణలత, రత్నకల్యాణిలు పాల్గొన్నారు.

# తలుపులు తెరిచే ఉంటాయ్...!

### బాధిత కుటుంబాలకు
### పొంగులేటి భరోసా
### కామేపల్లి మండల పర్యటనలో
### అడగడుగునా నీరా'జనం'
### పొంగులేటి,కోరం,మల్లిబాబుయాదవ్‌ల
### ను సన్మానించిన జాలె శ్రీనుయాదవ్



**కామేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:** ఏ కష్టమొచ్చినా... ఏ ఆపదొచ్చినా.... సమస్య ఏదైనా సరే...! ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.... ఆ అవసరాన్ని తనకు తెలియజేస్తే చాలు క్షణాల్లో బాధితుల సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తానని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఎల్లప్పుడూ సాయం చేసేందుకు సిద్ధంగా ఉంటానని అందుకోసం తన కార్యాలయం తలుపులు నిత్యం తెరిచే ఉంటాయ్ అని ఎప్పుడైనా తలుపుతట్టొచ్చని భరోసా ఇచ్చారు.కామేపల్లి మండలంలో శనివారం ముమ్మరంగా పర్యటించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్,మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్‌తో కలసి పర్యటించారు.ఈ సందర్భంగా పొంగులేటి బాధిత కుటంబాలను పరామర్శిస్తూ నేనున్నానని.... మీకేం కాదని అనే నమ్మకాన్ని వారిలో కలిగిస్తూ ముందుకు సాగారు. పర్యటనలో భాగంగా మండలంలోని జోగ్గూడెం, ఊట్కూరు, కామేపల్లి, రామకృష్ణాపురం, కెప్టెన్ బంజర, మద్దులపల్లి, లల్యాతండా, ముచ్చర్ల, జాస్తిపల్లి, జగన్నాథతండా, మున్సుబ్ బంజర, నారాయణపురం తదితర గ్రామాలను సందర్శించారు.ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు.వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించి ఓదార్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎంపీపీ బానోతు సునీతరాందాస్, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీరాజు, సర్పంచ్‌లు అజ్మీరా రాందాసునాయక్,లకావత్ భీమానాయక్, మూడు దుర్గాజ్యోతి, , జర్పల భగవాన్,పులసం జయమ్మ, బానోతు రవి,గుగులోత్ దేవి, ఎంపీటీసీలు లకావత్ సునీత, గుగులోత్ గబ్రునాయక్,టిఆర్ఎస్ జిల్లా నాయకులు కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, షేక్ ఫత్తే మహ్మద్, మేకల మహేష్, వడియాల కృష్ణారెడ్డి,బి.శేఖర్ యాదవ్, సాయిరాం నాయక్, బానోతు నర్సింహానాయక్, మూడు కృష్ణాప్రసాద్ నాయక్, బి. లక్ష్మీనారాయణ, పాటిబండ్ల ప్రసాద్, ముత్తిబోయిన రాంమూర్తి,సుమన్,బి.హేమ్లా నాయక్, బన్సీ,శ్రీను,బోడేపూడి బుజ్జిబాబు, సొసైటి చైర్మెన్ తీర్థాల చిదంబరరావు,సర్పంచ్ జె.లూసీ,అజ్మీర రామకోటి, కాట్రాల రాంబాబు,సామ మోహన్‌రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, భూక్యా నాగేంద్రబాబు, బి.నాగరాజు, ఇమ్మడి రామనాథం, భట్టు శంకర్,మేకల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నందుకు మద్దులపల్లిలో జాలె శ్రీనుయాదవ్ పొంగులేటి, కోరం, మల్లిబాబుయాదవ్‌లకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. మొత్తం 50 కుటుంబాలను పొంగులేటి మండలంలో పరామర్శించారు. రూ. 5వేల చొప్పున ఆర్ధిక సహాయంను మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.

# విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

### మంచి క్రమశిక్షణతో విద్య అభ్యసించాలి
### మణుగూరు ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్‌లో స్పోర్ట్స్
### అండ్ కల్చరర్ మీట్‌లో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19:**



విద్యార్థులు చిన్న తనం నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్ నందు నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ కల్చరర్ మీట్‌లో పాల్గొని మాట్లాడారు. మంచి క్రమ శిక్షణతో విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. లక్ష్యంతో చదువుకుని తల్లిదండ్రులకు, చదువుకున్న విద్యా సంస్థలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో 20 సంవత్సరాలుగా పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఎక్సలెంట్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సీఐ ముత్యం రమేష్, ఎంఈవో వీరస్వామి, ఎస్సై రాజ్‌కుమార్, టీబీజీకేఎస్ వైస్ ప్రసిడెంట్ వి.ప్రభాకర్‌రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాధాకృష్ణ, డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శశిధర్, డాక్టర్ సంఘమిత్ర, ఎక్సలెంట్ విద్యాసంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్, ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత్‌నగర్‌లో పడకేసిన పారిశుధ్యం

### - పట్టించుకోని మున్సిపల్ అధికారులు
### - డ్రైనేజీ లేక రోడ్లపైకి మురుగునీరు
### - పర్యటించిన బీజేపీ నాయకులు




**పాల్వంచ, నవంబర్ 19 - ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో పారిశుధ్యం పడకేసింది. కాలనీలో పారిశుధ్య సమస్యలపై బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కాలనీలోని అన్ని వీధులు తిరిగారు. అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సుమారు 30 సంవత్సరాల క్రితం 1200 కుటుంబాలు సుమారు 5 వేల మంది జనాభాతో ఏర్పడ్డ ప్రశాంత్‌నగర్‌కాలనీలో ఇప్పటికే డ్రైనేజీలు లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు., డ్రైనేజీలు లేక ఇండ్లల్లో ప్రజలు వాడుకున్న మురుగునీరు రోడ్లపైకి వస్తుంది. అదే విధంగా పక్కింట్లో వాడుకున్న మురుగునీరు తమకు వస్తుందంటూ ఎదురింటివాళ్లు గొడవలు పడుతున్నారు. జిల్లా కేంద్రం అయిన పాల్వంచ పట్టణంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం అయిన కేటీపీఎస్‌ను ఆనుకొని ఉన్న ప్రశాంత్‌నగర్‌కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక ఇండ్ల ముందు చిన్న చిన్న గుంతలు తీసి వాటిలో సిమెంట్ వరలు వేసుకొని ఇండ్లలోకి మురుగునీరు దానిలో నింపుకునే దుర్భర పరిస్థితిలో ఇక్కడి ప్రజలు ఉన్నారని అన్నారు., పాల్వంచలో మున్సిపల్ ఎన్నికలు లేకపోవడంతో మున్సిపాలిటీలోని సమస్యలు పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. అభివృద్ధి అంటే సంవత్సరానికి ఒక్కసారి పట్టణ ప్రగతి పేరుతో ఒక నాలుగు రోజులు హడావుడి చేయడం కాదని, నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్య సమస్యలపై నిచేఉయాలని అన్నారు. ఇంటి పన్ను వసూలులో ఉన్న ఆసక్తి ప్రజలు పడుతున్న సమస్యలపై లేదని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతాన్ని మొత్తం పరిశీలించి తక్షణమే ప్రశాంత్‌నగర్ కాలనీ పారిశుధ్య పనులు చేట్టాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మానుపూరి ప్రభాకర్, సర్దార్ సురేష్, మాలోత్ ప్రశాంత్ నాయక్, మాదారపు లక్ష్మణ్, మడిపల్లి కనకరాజు, బత్తుల వెంకటేశ్వర్లు, అజ్మీరా రాము, గార్లపాటి కిరణ్, యెన్న నివాస్, ఖయ్యూం, మాలోత్ ప్రదీప్, వేల్పుల రవి, ప్రశాంత్‌నగర్ వాసులు రాబోతు సతీష్, సంగపు చరణ్, ధరావత్ సూర్య, కాకటి ప్రేం, కొత్తపల్లి సాయికృష్ణ, కారం భానుప్రసాద్, భట్ట మేకల సురేష్, కొర్ర వినోద్, చల్ల రమణ, గుంట సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనులు పాల్గొన్నారు.



# బాలల పరిరక్షణకు ప్రభుత్వ కృత నిశ్చయం

**-భవిష్యత్‌కు పునాదులు వేద్దాం**

**-హక్కులను మాత్రం హరించవద్దు**

**-రవాణాశాఖ మంత్రి పువ్వాడ**

**-రాష్ట్ర కమిషనర్ బృందాధర్‌రావు**



*స్తంభాద్రి,నవంబర్ 19 (ప్రభాతవార్త):* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలల పరిరక్షణకు కృత నిశ్చయంతో ముందుకు వెళ్తుందని, వారి భవిష్యత్‌కు పునాదులు వేస్తున్నామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ



అజయ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్నోప్ ఆర్డీ చైల్డ్‌లైన్ 1098 ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా బాల రక్షా భవనాలను నిర్మించామన్నారు. బాల్య వివాహాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, 1098 ద్వారా బాల రక్షక్ వాహనాలు, బాలికలపై జరుగుతున్న దాడులను నిరోధించటానికి షీటీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా ప్రభుత్వ ముందు చూపుతో ప్రవేశపెట్టిన పథకాల ద్వారా బాల్య వివాహాల నిర్మూలనకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి గొప్ప పథకాలు ప్రవేశపెట్టడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. బాలికలు నివసిస్తున్న వసతి గృహాలను త్వరలో సందర్శించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేస్తామన్నారు. బాలల భవిష్యత్‌తో పాటు వారి హక్కులను మాత్రం ఎవరూ కూడా హరించవద్దని, రాబోవు రోజుల్లో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి తద్వారా పరిష్కార మార్గాలకు ఐక్యత ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర బాలల రక్షణ కమిషనర్ బృందాధర్‌రావు మాట్లాడుతూ.. బాలల రక్షణ మనందరి బాధ్యతతో భాగంగా ఖమ్మం జిల్లాలో ఎంతో జాగ్రత్తలతో ముందంజలో ఉందన్నారు. కమిషనర్ నుంచి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తానన్నారు. స్నోప్ ఆర్డీ డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్ మాట్లాడుతూ 2008 నుండి 14 ఏండ్ల పాటు ఖమ్మం జిల్లాలో బాలల హక్కుల రక్షణకు పనిచేస్తున్న తమ సంస్థ చేస్తున్న కృషి వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ బాలలకు న్యాయం.. ప్రభుత్వం బరోసా పేరుతో ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త కొప్పవరపు శ్రీనివాస్, జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారిణి సంధ్యారాణి, మేయర్ పునుకొల్లు నీరజ, సిడబ్ల్యూసీ సభ్యులు లింగయ్య, సిబ్బంది మౌనిక, అనూష, నరేందర్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## రావెళ్ళ మృతికి మంత్రి నివాళి

*రఘునాథపాలెం, నవంబర్ 19 (ప్రభాతవార్త):*



నియోజకవర్గంలోని ప్రశాంతినగర్‌కు చెందిన రావెళ్ళ భాస్కర్‌రావు మృతికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం దశదిన కార్యక్రమాలకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సత్తాచాటిన 'హార్వేస్ట్' విద్యార్థిని



*ఖమ్మం (విద్యావిభాగం), నవంబర్ 19, (ప్రభాతవార్త) :* ఈ నెల 11 నుండి 15 వరకు అస్సాం రాష్ట్రం అథ్లెటిక్ అసోసియేషన్ వారు గుహాటిలో నిర్వహించిన 37వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో హార్వేస్ట్ విద్యార్థినీ బి వైశాలి ఉత్తమ ప్రతిభ కనబరచి, లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్‌ను 60మీటర్ల పరుగుపందెంలో పాల్గొని, ట్రయాథిలిన్‌లో 1586 పాయింట్లు సాధించి బ్రాంజ్ మెడల్‌ను కైవసం చేసునతన్న సందర్భంగా హార్వేస్ట్ స్కూల్ యాజమాన్య అభినందించింది. ఖమ్మం జిల్లా నుండి అథ్లెటిక్స్ జాతీయ స్థాయిలో అనేక మది క్రీడాకారులు పాల్గొన్న, ఒక్క వైశాలి మాత్రమే జాతీయ స్థాయిలో రెండు సిల్వర్ మెడల్స్ సాధించడం గర్వకారణమని హార్వేస్ట్ విద్యాసంస్థల కరస్పాడెంట్ పి రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్ పార్వతిరెడ్డి, విద్యార్థిని అభినందిస్తూ, గత 5సంవత్సరాలుగా ప్రత్యేక శిక్షణనిస్తూ, నిరంతరం ప్రోత్సాహాన్ని అందిసూనత లక్ష్యానికి కావాల్సిన స్ఫూర్తిని కల్పించి శనివారు ఈ విజయానికి కారుకులైన ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్ శిక్షకులు గౌస్పాషా ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో చక్కటి పరోభివృద్ధికి ఉపయుక్తంగా ఉంటుందని విద్యార్థినీలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలాషించారు. ఇందుకు ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులను అభినందించారు.

## నేడు కార్తీక వన సమారాధనకు తరలిరండి

*స్తంభాద్రి,నవంబర్ 19 (ప్రభాతవార్త):*



ఖమ్మం నగర పరిధిలోని చెరుకూరి రామకోటి మామిడితోట ఆవరణలో ఆదివారం జరిగే కార్తీక వన సమారాధనకు తరలిరావాలని కమ్మ మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావు,ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి జీవన్‌బాబు కోరారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు జరిగే వన సమారాధన సందడిలో సుమారు 40వేల మందికి సహపంక్తి భోజనం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్టు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రాంగణంలో ఎనిమిది అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, వంద కేజీల కేక్‌ను ఎన్టీఆర్ పేరిట రక్తదానం చేసేవారు సామాజిక కర్తవ్యంగా ముందుకు రావాలని కోరారు. మహిళలకు ప్రత్యేకంగా ప్రాంగణం ముఖ ద్వారం వద్ద పసుపు, కుంకుమ, గంధం,గాజులు సంప్రదాయబద్ధంగా అందజేయటం జరుగుతుందని, 86 అడుగుల కృష్ణుని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రముఖ సినీ గాయకులచే ఆట, పాట,నృత్యాలతో వనంలో సందడి అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ప్రకటించారు.

# జన భోజనాలు చేద్దాం రండి

**-కుల భోజనాలు బహిష్కరిద్దాం**

**-సామాజిక అధ్యయన వేదిక పిలుపు**

**-అంబేద్కర్ విగ్రహం ఎదుట ఫ్లెక్సీలు**

**-స్పర్శ నిర్వాహకులు కాకి భాస్కర్**




*వైద్య విభాగం ఖమ్మం, నవంబర్ 19 (ప్రభాతవార్త):* సామాజిక అధ్యయన వేదికను పురస్కరించుకొని ఖమ్మం నగర స్పర్శ ఆసుపత్రి నిర్వాహకులు శనివారం జన భోజనాలు చేద్దాం రండి.. కుల భోజనాలు బహిష్కరిద్దాం అంటూ ఫ్లెక్సీలు చేతబూని అంబేద్కర్ విగ్రహం ఎదుట పిలుపునిచ్చారు. స్పర్శ ఆసుపత్రి నిర్వాహకులు కాకి భాస్కర్ మాట్లాడుతూ.. కుల భోజనాలు కాదు.. బహుజన భోజనాలు చేద్దాం అని, కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఆదివారం మధ్యాహ్నం దర్గా చౌక్‌లో కుల భోజనాలు వద్దు.. వన భోజనాలు ముద్దు అనే కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. అన్నం మెతుకుల మీద ఏ కులం పేరు రాయటం లేదని, వడ్డించటం లేకపోయినా కాసింత మానవత్వాన్ని,మనిషి తనాన్ని కలిపి వడ్డిస్తున్నామని, ఈ కార్తీక మాసంలో జరిగే వన భోజనాలను కుల భోజనాలుగా మార్చవద్దని సూచించారు. కుల సమీకరణలకు వేదికగా మనం నుండి మా కులపోళ్ల అనే స్థాయికి కులాల పిచ్చి పట్టుకొని కుల సంఘాలు కుల భోజనాలు చేయటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకొని సాంస్కృతికంగా ఏకమై సారూప్యత సాధించిన సమాజాన్ని ముక్కలుగా విడగొట్టడమే. కులం అంటే నేడు ఆధునిక ఓట్ల సరుకైందని వాపోయారు. ఇలాంటి సరుకును కొనుకోవటానికి పాలకవర్గాలు బహిరంగ మార్కెట్‌లో కులాన్ని వేలం వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉత్త భోజన కలయికలు కావని, కూలుతున్న కుల సామ్రాజ్యపు కోటలను పున: సమీకరించే సమీకరణలు కావాలని, ఏ వస్తువు రుచి అయినా మారుతుంది కాని, కులం అనే విషాన్ని మాత్రం అమృతంగా మార్చలేమన్నారు. అందుకే వన భోజనాల పేరిట మనుషులను విడగొట్టి మనువాదాన్ని ఓడిద్దాం.. ఏ ఒడగడదాం నినాదంతో కుల నిర్మూలన చైతన్యంతో సకల మానవ సహపంక్తిభోజన సంస్కృతిని నెలకొల్పుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేదిక నిర్వాహకులు కాకి భాస్కర్‌తో పాటు సందీప్, వినయ్, కిషన్, నాయక్, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దైవజన సదస్సుకు హాజరవుతా

*రఘునాథపాలెం, నవంబర్ 19 (ప్రభాతవార్త):* ఖమ్మం జిల్లా ఎస్సీ,ఎస్టీ,బీసీ, ముస్లిం మైనార్టీ మహాసేన ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన నిర్వహించతలపెట్టిన దైవజన సదస్సుకు హాజరవుతానని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సదస్సు కన్వీనర్, మహాసేన ఫాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు సమక్షంలో రూపొందించిన పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిన్ని డేవిడ్, ప్రధాన కార్యదర్శి రవికిరణ్, జాయింట్ సెక్రటరీ నల్లగట్ల లాజర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెగ్గళం ఇమ్మానియేలు,ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు టి. జోసెఫ్ నాయక్, గౌరవ అధ్యక్షులు ఎల్.జీవరత్నం పాల్ సంజీవరావు, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ టౌన్ అధ్యక్షులు ఎం.సురేష్, నియోజకవర్గ ఎస్ఎస్‌బిఎం మహాసేన అధ్యక్షులు పసలపూడి రమేష్,టౌన్ బీసీ అధ్యక్షులు వడకాల ప్రవీణ్,జిల్లా యూత్ అధ్యక్షులు మారపాక పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛత కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలి -జడ్పిసిఈఓ

*పినపాక ప్రభాతవార్త:*

స్వచ్ఛ భారత్ మిషన్‌లో గ్రామపంచాయతీలలో స్వచ్ఛతా రన్ కార్యక్రమం నిర్వహించాలని, నిర్ణిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జడ్పిసీఈఓ విద్యాలత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జడ్పిసీఈఓ విద్యాలత శనివారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛతా రన్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ బత్తిని శ్రీనివాసరావు, ఏపీఓ ఉదయశ్రీ పాల్గొన్నారు. అనంతరం మరుగుదొడ్డు, ఇంకుడు గుంతల నిర్మాణాల పనుల పురోగతిపై ఎంపీడీఓ శ్రీనివాసులుతో సమావేశం ఏర్పాటు చేసి



చర్చించారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో జరుగుతున్న స్వచ్ఛ భారత్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పంచాయతీల కార్యదర్శులతో సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి పనులలో ఎటువంటి జాప్యం, అలసత్వం వహించిన వారిపై కఠినచర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొగ్గలి నాగేశ్వరరావు, తోగ్గుడం ఎంపీటీసీ చింతాపంటి సత్యం, కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

**పారిశ్రామిక విద్య మీ భవిష్యత్తుకు బాట**

**మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్‌లో**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,**

**ఐటీఐ ప్రిన్సిపల్ ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19:*



విద్యార్థులు శిక్షణ నైపుణ్యాలు మరింత పెంచుకోవాలని, పారిశ్రామిక విద్య మీ భవిష్యత్తుకు బాట అని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్, ఐటీఐ ప్రిన్సిపల్ బడుగు ప్రభాకర్‌లు అన్నారు. శనివారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించిన ఇన్నోవేషన్ ప్రోగ్రామ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. పారిశ్రామిక శిక్షణా సంస్థలో ఉండే ప్రతి కోర్సు మీకు మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. అటువంటి కోర్సులు ఎంచుకుని దాని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తీసుకున్న కోర్సుల్లో సరైన శిక్షణ పొందుతూ అందులోని మెలుకువలను గుర్తించి మంచి ప్రతిభ చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ట్రైనింగ్ అధికారి జి.రవికుమార్, ఏటీవోలు జివి కృష్ణారావు, మయ్యా శ్రీనివాసరావు, నర్సయ్య, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్న ప్రసాదం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో శనివారం పీవీ కాలనీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## వానాకాలం వరికోతలు ప్రారంభం

*అశ్వాపురం,నవంబర్19,ప్రభాతవార్త.*



మండలంలో అతిపెద్ద సాగునీటి వనరైన తుమ్మలచెరువు ఆయకట్టు కింద శనివారం కూలీలు వరికోతలు ప్రారంభిం చారు. ముందుగా వేసిన వరినాటు కావడం,చేను పదునుగా వుండటంతో వరికోత యంత్రానికి వీలు కాకపోవడంతో కూలీలతో వరికోతలు ప్రారంభించారు.మరో 15రోజులలో మండలవ్యాప్తంగా వరికోతలు ముమ్మరం కానున్నాయి.

## సింగరేణి రైల్వే కాంట్రాక్టు కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్19:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేసే సింగరేణి రైల్వే కాంట్రాక్టు కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి, ఏరియా అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నాసర్ పాషా, ఆంగోతు మంగిలాల్, టి.రామకృష్ణ, కె.నాగేశ్వరరావు, కె.వెంకటనారాయణ, ఎం.ట్రైసన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో అన్నదానం

*అశ్వాపురం,నవంబర్19,ప్రభాతవార్త.*



కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మండలపరిధిలోని నెల్లిపాకబంజరలో వున్న శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి శనివారం అన్నదానం నిర్వహిస్తున్నారు.అందులోభాగంగా శనివారం సింగరేణి విశ్రాంత ఉద్యోగి,ఖమ్మం వాస్తవ్యులు కిలారి బాబు మరియు కాసరనేని రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటిసభ్యులు,అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ 106వ జయంతి వేడుకలు

**-ఉక్కు మహిళ,భారతరత్న సేవలు మరువలేనివి**

*అశ్వాపురం,నవంబర్19,ప్రభాతవార్త.*



భారత తొలిమహిళా ప్రధాని ఉక్కు మహిళ, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య, పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ 106వ జయంతివేడుకలను శనివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఎన్నో ప్రభుత్వ సంస్థలను ఏర్పాటు చేసి,జాతికి అంకితం చేశారని,బడుగు బలహీనవర్గాలకు కూడు,గూడు,గుడ్డ నినాదంతో మౌలిక వసతులు కల్పించిన ధీరవనితని కొనియాడారు. మండల బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి తూము వీరరాఘవులు, యువజన విభాగం నాయకులు బొల్లినేని సురేష్, మనోజ్, క్రాంతి,కలివేటి వీరయ్య,రాగి సాగర్,కాకాటి సురేష్,గజ్జి రాములు పాల్గొన్నారు.

## పెండింగ్ క్లైయిమ్స్ వెంటనే పూర్తి చేయాలి : ఐఎఫ్‌టీయూ

*కార్పొరేషన్,నవంబర్ 19 ప్రభాతవార్త:*

కార్మిక శాఖలో పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో జాయింట్ లేబర్ కమిషనర్‌కు ఐఎఫ్‌టీయూ ప్రతినిధి బృందం డిమాండ్‌తో కూడిన వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య మాట్లాడుతూ 2019 నుంచి లబ్ధిదారులు వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు పెట్టుకొని ఉన్నారని, అప్పటి నంచి ఇప్పటి వరకు ఏవిదమైన క్లైయిమ్‌లు కాలేదని, కార్యాలయం ఏజెంట్లకు మాత్రమే అధికారులు పనులు చేస్తున్నారు తప్ప సామాన్య ప్రజలు లేబర్ కార్యాలయాల చుట్టూ తిరుతున్న సంవత్సరా తరబడి క్లైయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరావు, భవన కార్మిక సంఘ: జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పేరబోయిన వెంకన్న, గోసు పుల్లయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు పగిడికత్తుల రామదాసు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన సంక్షేమశాఖలో అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
గిరిజన సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతిపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలో విచారణ చేపట్టాలని, అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ హస్టళ్లలో బయోమెట్రిక్ విధానాన్ని సక్రమంగా అమలు చేయకుండా, తమ అనుకూలాంగా వ్యవహరిస్తూ బయోమెట్రిక్ మిషన్లు, సీసీ కెమెరాలను కావాలనే కొందరు పాడు చేస్తున్నారని ఆరోపించారు. ప్రవేటు కళాశాలల విద్యార్థులు తమ హాస్టళ్లలో నివాసం ఉంటున్నట్లు లెక్కలు చూపి విద్యార్థుల హాజరు ఎక్కువ చూపి సెలవుల్లో విద్యార్థులు హాస్టల్లో ఉంటున్నట్లు తెలిపి బిల్లులు పెద్ద మొత్తంలో కాజేస్తున్నారని ఆరోపించారు. డిప్యూటేషన్ పద్దతిలో వచ్చే వార్డెన్లు ఒక్కరే రెండు హాస్టళ్లను పర్యవేక్షిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇంటెంట్ ప్రకారం కాకుండా తప్పుడు పద్దతుల్లో దిగుమతులు చూపి జీసీసీలో సరుకులు తీసుకుంటున్నారని అన్నారు. నిత్యావసరాల సరుకుల టెండర్లు దాఖలు చేసిన వ్యక్తులు సరఫరా చేయట్లేదని, సాకు చూపి ప్రవేటు కిరాణాల్లో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. మెనూ పాటించకుండా అక్రమార్జనకు పాల్పడుతున్నారని తెలిపారు. తక్షణమే విచారణ చేయాలని ఆయన కోరారు.

# సోలార్ కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు సింగరేణి సోలార్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సెంట్రల్ జీవో ప్రకారం వేతనాలను ఇవ్వకుండా స్టేట్ జీవో ప్రకారం వేతనాలను చెల్లిస్తూ కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతున్నారని, వేతనాలను సైతం సమయానుసారంగా ఇవ్వడం లేదంటూ ఇల్లెందు జీఎం కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ అనుబంద సంస్థ ఎస్సిసిడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్‌షావలి, సిఐటీయూ మండల కార్యదర్శి టి.కృష్ణ, సర్పంచ్ బన్సీలాల్ మాట్లాడుతూ సోలార్ ప్లాంట్‌లో పనిచేసే ఎలక్ట్రిషన్ సెక్యూరిటీ, గ్యాస్‌కటింగ్ కార్మికులకు ప్రతి నెల సమయాను సారంగా వేతనాలు రాకుండా నెలాఖరు 20, 25 తేదీలలో వేతనాలు ఇవ్వడం వల్ల కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వేతనాల సరైన సమయంలో అందకపోవడం వల్ల కార్మికులు వడ్డీలకు రుణాలు తీసుకుంటూ ఆర్థికంగా



ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు కాంట్రాక్టర్‌కు విన్నవించినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలిపారు. స్టేట్ జీవో అమలు చేస్తూ కార్మికులకు తక్కువ వేతనాలను అందించడం సరికాదని వెంటనే సింగరేణి యాజమాన్యం చొరవచూపి కార్మికులకు సరైన సమయానికి వేతనాలు, సెంట్రల్ జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జీఎం సమస్యలపై రెండు రోజుల్లో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిఆల్ల నాయకులు పాయం వెంకన్న, రాజు, కృష్ణ, బాలు, శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
దివంగత మాజీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనతరం పట్టణంలోని జగదాంబ సెంటర్, గోవింద్ సెంటర్‌లలో గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా,



దేశంలో పేదవాడు ఉండకూడదనే ఉద్దేశ్యంతో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని అన్నారు. దేశాభివృద్ధే లక్ష్యంగా కోట్లాది మంది భారతీయుల సేవలో ఆమె ఆజీవాంతం తరించారని అన్నారు. ఇందిరాగాంధీ పార్టీ అధ్యక్షురాలుగా కొనసాగుతూ రెండు సార్లు పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, నియోకవర్గ నాయకులు జి.రవి, పట్టణ ఉపాధ్యక్షులు ఐజాక్, ఆవుదుర్తి శంకర్, లింగపల్లి శ్రీనివాస్, మసూద్, జీవి భద్రం, ఆర్.జగన్నాథం, ధరావత్ కృష్ణ, ఎండి.ఇబ్రహీం, కె.లక్ష్మినారాయణ, వెంకట్‌నారాయణ, గోపాల్, కమలమ్మ, స్వరూప, చెంచమ్మ, గడ్డి శ్రీను, ఎం.కమల్, మూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుకట్ట అభివృద్ధి పనులు పరిశీలన



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు చెరువుకట్టను ట్యాంక్‌బండ్‌ను తలపించేలా అభివృద్ధి చేస్తున్నట్లు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం చెరువుకట్ట అభివృద్ధి పనులు కౌన్సిలర్లతో కలసి సందర్శించారు. ఇల్లెందు అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ సహకారంతో చెరువుకట్ట ప్రాంతం ట్యాంక్‌బండ్‌ను తలపించేలా తయారు చేస్తున్నామన్నారు. పక్కనే ఉన్న లేక్‌పార్క ఆధునికీ కరణతో పట్టణ ప్రజలు సాయంత్రంవేల పిల్లాపాపలతో ఆహ్లాదకర వాతార ణంలో ఆనందంగా ఆటవిడుపుకోసం వచ్చి సరదాగా గడపొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అంకుశ్‌షావళి, కౌన్సిలర్లు కడకంచి పద్మ, కటకం పద్మావతి, తార, అంకెపాక నవీన్, కుమ్మరి రవిందర్, కడకంచి వీరస్వామి పాల్గొన్నారు.

## 21న ఇల్లెందులో ఆయుర్వే వైద్య శిబిరం : జీఎం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు, ఇల్లెందు పరిసర గ్రామ ప్రజలకు ఉపయోగ పడే విధంగా ఈనెల 21న ఇల్లెందులో సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు శనివారం తెలిపారు.




ఆయుర్వేద స్పెషలిస్ట్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 2 గంటల వరకు జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో వైద్యశిబిరం నిర్వహిస్తారని తెలిపారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లాభాపేక్ష లేకుండా మందులు తగు మూల్యంతో ఇస్తారని, ముఖ్యంగా షుగర్, పక్షవాతము, చర్మ, ఎయిడ్స్, సంతానం కొరకు అన్నిరకముల క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులను పరిక్షిస్తారని తెలిపారు.




## బోడు పంచాయతీలో పర్యటించిన ఎంపీడీవో



**టేకులపల్లి, ప్రభాతవార్త :**
టేకులపల్లి ఎంపీడీవో బాలరాజు శనివారం మండలంలోని బోడు పంచాయతీలో పర్యటించారు. పంచాయతీలో పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీ పనులను తనిఖీ చేశారు. మొక్కల పెంపకం నాణ్యతతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఆయన వెంట బోడు పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ఈజీఎస్ టీఏ ఈశ్వరి పాల్గొన్నారు.

## ముక్కంపాడులో గ్రామ సభ నిర్వహణ

**టేకులపల్లి, ప్రభాతవార్త :**
టేకులపల్లి మండలం ముక్కంపాడు, బిల్లుడుతండాల్లో శనివారం పోడు పట్టాలపై గ్రామసభలు నిర్వహించారు. ముక్కంపాడులో జరిగిన కార్యక్రమానికి సర్పంచి బానోత్ విజయ అధ్యక్షతన జరగగా, పోడు సర్వే వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాల రాజు, కార్యదర్శి బి.సరిత, ఎఫ్‌బీవో భద్రమ్మ, ఎఫ్ఆర్‌సీ ఛైర్మన్ రవి, ఉపసర్పంచి రాందాస్, కమిటీ సభ్యులు భీమ, అనసూర్య, ఉప్పు, బుజ్జి, వాలు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. బిల్లుడుతండాలో కూడా ఇదే రీతిలో గ్రామసభ కొనసాగింది. కార్యక్రమంలోఅన్నిశాఖలఅధికారులు పాల్గొన్నారు.

## టేకులపల్లి సీఐగా ఇంద్రసేనారెడ్డి

**టేకులపల్లి, ప్రభాతవార్త :**
టేకులపల్లి సీఐగా ఇంద్రసేనారెడ్డి శుక్రవారం రాత్రి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో తిరుమలాయపాలెం, బోనకల్లు, కూసుమంచి, ఖమ్మం మూడో పట్టణ పోలీస్‌స్టేషన్లలో ఎస్ఐగా విధులు నిర్వహించారు. అనంతరం ఉద్యోగోన్నతిపై సీఐగా ఖమ్మం జీఆర్పీకి వెళ్లారు. అక్కడి నుంచి టేకులపల్లి సీఐగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.




## రీజినల్ స్థాయి లాన్ టెన్నిస్, బాస్కెట్ బాల్ క్రీడలు ప్రారంభం




**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజినల్ స్థాయి లాన్ టెన్నిస్, బాస్కెట్ బాల్ క్రీడా పోటీలను శనివారం ఇల్లెందు 24 ఏరియాలోని వైసీవోఏ క్లబ్‌లో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు ప్రారంభించారు. రీజినల్ స్థాయి పోటీలలో ఇల్లెందు, మణుగూరు ఏరియా క్రీడాకారులు పాల్గొని ఇందులో ప్రతిభను కనపరిచిన క్రీడాకారులను కంపెనీ లెవల్‌కు ఎంపిక చేసి పంపుతారని తెలిపారు. ఆటలపై ఆసక్తి పెంచుకొని ఎంతో మంది తమలోని ప్రతిభను కనపరచి ఉన్నత శిఖరాలను అందుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని, క్రీడలలో గెలుపు ఓటములని సమాంతరంగా భావించడం అలవాటు చేసుకున్న వారు నిజ జీవితంలో వచ్చే కష్టాలు, సుఖాల ద్వారా వచ్చే భయాన్ని జయించుట అలవాటు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, టీబీజీకేఎస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగ నాథ్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ వెస్లీ, క్రీడల సమన్వయకర్త డి.శ్రీనివాసరావు, ఇతర క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సంపూర్ణ స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి





**కామేపల్లి, ప్రభాతవార్త:** సంపూర్ణ స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో వీవీఎస్ఎస్ గుప్తా, సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, జర్పుల రామారావు, ప్రముఖ సామాజికవేత్త ,స్వచ్ఛ దూత్ చిలుముల రమేష్, పంచాయితీ కార్యదర్శులు పెండ్ర అనిల్ కుమార్, హట్కర్ పార్వతి పిలుపునిచ్చారు.ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కామేపల్లిలో శనివారం సంపూర్ణ స్వచ్ఛత కోసం పరుగు నిర్వహించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మిషన్ భగీరధ లైన్‌మెన్‌లు, వైద్యసిబ్బంది, గ్రామస్తులు, పంచాయితీ సిబ్బంది, యువజనుల భాగస్వామ్యంతో స్వచ్ఛత రన్ నిర్వహించారు.ఎంపీడీవో గుప్తా, సర్పంచ్ రాందాస్‌నాయక్ స్వచ్ఛత రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.గ్రామ ప్రధాన సెంటర్‌లో,ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల్లో చెయ్యి చెయ్యి పట్టుకొని మానవ హారం నిర్వహించారు.ఒక అడుగు పరిశుభ్రత వైపు వేయాలని కోరారు.ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు. నిర్మించుకున్న మరుగుదొడ్డిని ఉపయోగించుకోవాలన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మల్ల విసర్జన చేయవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, ఏఎన్ఎం ఉషారాణి, అధ్యాపకులు వినోద్, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై.జ్ఞానమ్మ, డి.వసంత, ఎస్.సత్యవతి, ఏ.నిర్మల, స్వరూప, లక్ష్మీ, మిషన్ భగీరథ ఫిట్టర్ చల్ల లక్ష్మణ్, లైన్‌మెన్‌లు పేరసాని సందీప్, కనికరపు సంపత్, బొరి గొర్ల వెంకటేశ్వర్లు, కనికరపు వినయ్, ఆశా కార్యకర్తలు కొర్ర నీలా, చిప్పలపల్లి నాగలక్ష్మీ, పంచాయితీ సిబ్బంది శీలపాక శేషయ్య, పెరుగు శ్రీను, అజ్మీర భక్తీయా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే నాయకులు ప్రజల్లో ఉండాలి



**మహబూబాబాద్ రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనలో సామాన్య ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని, ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రతి నియోజక వర్గంలో నాయకులను ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటాల వైపు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్ తెలిపారు. శనివారం హైద్రాబాద్‌లో గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌తో పాటు భారత్ జుడో యాత్ర విజయవంతంగా ముగిశాయని దాంతోపాటు ప్రత కార్యకర్త రైతు డిక్లరేషన్ ప్రతి గడపగడపకు తీసుకుపోలేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరల పెంపు, జీఎస్టీ, ధరణి పోర్టల్, చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక ఇలాంటి సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర ద్వారా జనాలలోకి వెళ్లాలని అప్పుడే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కోరడం జరిగిందని తెలిపారు. కలిసిన వారిలో లింగాల వీరభద్రం గౌడ్, తేజావత్ శంకర్ నాయక్, పుణ్యపూర్తి ఐలయ్య, బోడ రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన మానుకోట కలెక్టరేట్‌కు దాశరధి పేరు పెట్టాలి



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** నూతనంగా నిర్మించిన మానుకోట కలెక్టరేట్‌కు దాశరధి పేరు పెట్టాలని తెలంగాణ జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఇటీవల శంతన్ రామరాజు జిల్లా కలెక్టర్ కె. శశాంకను కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానుకోట జిల్లా, చిన్నగూడూరు మండల కేంద్రంలో 1952లో జన్మించిన దాశరధి కృష్ణమాచార్యులు కవి, రచయితే కాకుండా గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటానికి తన అక్షర కరవాలంతో నాటి నిరంకుశ నైజాం ప్రభుత్వంపై అక్షరాయుధాన్ని సంధించిన ధీశాలి అని కొనియాడారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ సాగిన దాశరధి విప్లవ సాహిత్యం స్ఫూర్తితో తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందన్నారు. దాశరధి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి సమున్నత గౌరవం కల్పించారన్నారు. భవిష్యత్ తరాలకు సైతం దాశరధి రచనలు, సేవలు, పోరాటం, స్ఫూర్తిదాయక కరదీపిక అని అన్నారు. అలాంటి మహనీయుని పేరు నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ కార్యాలయానికి పెట్టడం సముచితమన్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ



**కామేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:** కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 16వ,రోజు కట్టా కిషోర్ వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి పడిపూజ కార్యక్రమం నిర్వహించి స్వాములకు అన్నదానం చేశారు.గ్రామ పెద్దలు, భక్తులు, పడిపూజ అన్నదానంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి సహకరించి నందుకు కట్టా కిషోర్ దంపతులను అయ్యప్ప భక్త మండలి కమిటీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.కాగా అయ్యప్ప నామస్మరణతో మండల కేంద్రం మారుమోగిపోయింది.

# టీఆర్ఎస్ గుండాల్లారా ఖబర్దార్



**దంతాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త:** బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపైన టీఆర్ఎస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ అన్నారు. శనివారం ఇక్కడ టీఆర్ఎస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రోజురోజుకు రాష్ట్రంలో మోడీ నాయకత్వంలో బిజెపి బలపడుతుందని టీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని, ఇలాంటి దాడులకు రానున్న రోజుల్లో ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సందేళ్ల శ్రీనివాస్, పూర్ణచందర్ రెడ్డి, మురళి, సాయికుమార్, శివకుమార్, బుచ్చయ్య, భిక్షపతి, ఉమేష్ పాల్గొన్నారు.




# ప్రతిగింజ కొనుగోలు చేస్తాం: మెచ్చా



**అన్నపురెడ్డిపల్లి, నవంబరు 19, ప్రభాతవార్త** రైతులు పండించిన ధాన్యం ప్రతి గింజను నిర్ణయించిన రేటు ప్రకారం కొనుగోలు చేస్తామని స్థానిక శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో ఏర్పాటు చేసినధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులనునమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధరపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భద్రకాళి, యం.పి.డి.ఒ రేవతి, బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు, ప్రధాన కార్యదర్శి పర్సా వెంకటేశ్వరరావు, జడ్పీటిసి లాలమ్మ, వైస్ యం.పి.పి రామారావు, రైతుబంధు మండల కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయాధికారి అనూష, సి.ఇ.ఒ సున్నం వెంకటేశ్వర్లు,సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



**అన్నపురెడ్డిపల్లి, నవంబరు 19, ప్రభాతవార్త** తెలంగాణా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిందని స్థానిక శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 21 మంది లబ్దిదారులకుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ పథకంపేద ప్రజలకు ఆసరాగా నిలిచిందని, ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గిందని, ఇప్పటికే మండల వ్యాప్తంగా ఈ పథకం ద్వారా సుమారు 2 కోట్ల రూపాయలు లబ్దిదారులకు అందజేయటం జరిగిందన్నారు. దేశంలోనే సంక్షేమపథకాల అమలులో తెలంగాణా ప్రభుత్వం ముందుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌బోడా పద్మ, తహశీల్దార్ భద్రకాళి, బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు, ప్రధాన కార్యదర్శి పర్సా వెంకటేశ్వరరావు, జడ్పీటిసి లాలమ్మ, వైస్ యం.పి.పి రామారావు, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు, లబ్దిదారులుపాల్గొన్నారు.

# కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం హుండీ లెక్కింపు

**కామేపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం హుండీని శనివారం లెక్కించారు.దేవాదాయ శాఖ పరిశీలకురాలు ఆర్.సమత, ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఆలయ నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్యల సారథ్యంలో భక్తులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో హుండీని లెక్కించారు.మొత్తం రూ. 19,128లు భక్తుల ద్వారా ఆలయానికి ఆదాయం రావడం జరిగిందని వారు తెలిపారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుది నాగజ్యోతి, నరాటి చంద్రమోహన్, మొండ్రు పుల్లయ్య, సర్పంచ్ బొడ్డు కాంతమ్మ, ఉప సర్పంచ్ రాయల చిన్న వెంకటేశ్వర్లు, భక్తులు సత్యమయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఏర్పాటుచేయాలి



*కారేపల్లి, ప్రబాతవార్త, నవంబర్ 19*

ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉండాలని,పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా శనివారం సింగరేణి పంచాయతీలో స్వచ్ఛతా రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన ద్వారా ఎన్నో రకాల వ్యాధులు సంభవిస్తున్నాయని వాటిని నియంత్రించటంలో ప్రతి ఒక్కరు బాద్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల నిర్మాణాలకు నిదులు విడుదల చేస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రదానంగా సీజనల్ వ్యాధులు ప్రబలటానికి పారిశుద్యం లోపం ప్రదాన కారణమని అన్నారు. డ్రైనేజిలలో మురికినీరు నిల్వ ఉండటం వల్ల దోమలు,ఈగలు అధికం కావటంతో ప్రజలు అనేక వ్యాధులకు గురౌతున్నారన్నారు. పంచాయతీలు ప్రతిరోజు వీధులను శుబ్రంచేయడంతోపాటు మురికినీరు నిల్వ ఉండకుండా డ్రైయిన్లను శుభ్రం చేయాల్సి ఉంటుందన్నారు. పంచాయతీ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నా కొన్ని వీధుల్లో ప్రజలు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు మన ఇంటి పరిసరాలను ఎలా శుభ్రం చేసుకుంటామో ప్రధాన వీధులు, రహదారులను కూడా శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తడి పొడి చెత్తలను తొలగించే క్రమంలో పంచాయతీలు ప్రతి ఇంటికి బుట్టలను సరపరా చేసిందన్నారు. పంచాయతీ ట్రాక్టర ప్రతి రోజు ఆయా పంచాయతీల్లో తిరుగుతున్నపుడు ప్రజలు చెత్తను అందజేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ ఆదెర్ల స్రవంతి, పంచాయతీ కార్యదర్శి ఏకలక్ష్మి, సిబ్బంది,ప్రాథమిక పాఠశాల ఉపాదా ్యయులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు




## కారేపల్లి ఎస్ఐకు ప్రశంసాపత్రం



*కారేపల్లి, ప్రబాతవార్త, నవంబర్ 19*

ఈనెల 12న జరిగిన మెగా లోక్ అదాలత్‌లో పోలీస్ స్టేషన్ నుండి అత్యధిక కేసుల్లో రాజీ కుదిర్చి కేసులను పరిష్కరించినందుకుగాను కారేపల్లి ఎస్ఐ పి రామారావు, కోర్టు డ్యూటీ అధికారి నాగేశ్వరరావులకు శనివారం ఖమ్మం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి టి శ్రీనివాసరావు ప్రశంసాపత్రం అందజేసారు. లోక్ అదాలత్‌లో కారేపల్లి పోలీసుస్టేషన్ నుండి 35 క్రిమినల్ కేసుల్లో రాజీ పడగా 90 మంది మద్యం సేవించి వాహనాలు నడిపినవారికి జరిమానా విధించారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



*వైరా, నవంబర్19, ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నదానం చాలా గొప్పదని లయన్స్‌క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ చైర్మన్ సూతాని జైపాల్ అన్నారు. శనివారం వైరాలో మీల్స్ అండ్ వీల్స్ ప్రోగ్రాంలో భాగంగా లయన్స్ నూకల శ్రీనివాసరావు, కొదుమూరు మమత పుట్టినరోజు పురస్కరించుకొని ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో మాట్లాడుతూ అన్ని దానాల కనానఆన అన్నదానం మహా గొప్పదని అన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 320ఈ పిలుపు మేరకు నెలలో మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమంలో జిల్లాలో అన్ని కేంద్రాల్లో కార్యక్రమం చేపడతామని తెలిపారు. పేదలు ఆదుకునేందుకే తమ క్లబ్ నిరంతర సేవా కార్యక్రమాలకు చేపడుతున్నట్లు ఆకలితో అలమటిస్తున్న వారికి ప్రతిఒక్కరూ అన్నదానం చేయాలన్నారు. ప్రతిఒక్కరూ తనకున్న దాంట్లో కొంత పేదలకు దానం చేయాలని, దానం చేయడం వలన ఆత్మ సంతృప్తి ఉంటుందని మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు నూకల ప్రసాదరావు, గజ్జల కృష్ణమూర్తి, సభ్యులు రంగా సత్యనారాయణ, ఏపూరి రాజారావు, వజినేపల్లి చక్రవరినత, మిట్టపల్లి సత్యంబాబు, చింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి నాగి, మచ్చా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలివ్వాలి



*కారేపల్లి, ప్రబాతవార్త, నవంబర్ 19*

పోడు భూములకు పట్టాలివ్వాలని ఎఫ్ఆర్‌సి ఎర్రబోడు కమిటి చైర్మన్ వజ్జా రామరావు అన్నారు. మండల పరిధిలోని ఎర్రబోడు ఇతరగ్రామాలలో పోడు సాగు చేస్తున్న సర్వే భూములను శనివారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో అటవీశాఖ అధికారులు చేసిన తప్పిదాల పలితంగా ఒక భూమికి మరొకర్ని చూపుతూ తప్పుడు నివేదిక అందివ్వటంతో పోడు సాగుదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గతంలో అటవీశాఖ అధికారులు మొక్కలు నాటి గిరిజనులు, గిరిజనేతరులకు ప్రత్యేక భూమిని ఏర్పాటుచేస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. పోడు సాగుదారులకు న్యాయం చేయాలని న్యాయబద్దంగా సర్వే చేసి అందరికీ పట్టాలిప్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమాలలో ఎర్రబోడు సర ్పంచ కురసం సత్యనారాయణ,మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, పోడు సాగుదారులు కల్లీ భద్రయ్య, భూకా ్య పాపానాయక్, వీరస్వామి, పాపయ్య, కనికరపు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ,సోమయ్య పాల్గొన్నారు.

## సామూహిక సీమంతాలు

*వైరా,నవంబర్19,ప్రభాతవార్త:*



వైరా రాజశేఖర్‌నగర్ మిని అంగన్‌వాడీ కేంద్రం నందు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్ వైజర్ మాలతి, 9వ వార్డు కౌన్సిలర్ ఎస్.వింద్యారాణి హాజరయ్యారు. సూపర్‌వైజర్ గర్భిణీలు తీసుకోవాల్సిన పోషక విలువలు ఉన్న ఆహారం, అంగన్‌వాడీలో వచ్చే పోర్ట్‌పైడ్ రైస్ గురించి తల్లులకు అవగాహన కల్పించారు. దానికి సంబంధించిన వీడియోను చూపించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం శిరీష, తల్లులు, పిల్లలు, సాదాఖాన్, టి.రాధ, పి.అనిత పాల్గొన్నారు.

## ఉత్తమ వెడ్డింగ్ ఫొటోగ్రాఫర్‌గా అవార్డు పొందిన ముత్యాల



*వైరా,నవంబర్19,ప్రభాతవార్త:*

తెలంగాణ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఫొటోటెక్ సంయుక్తంగా హైదరాబాద్ కెబిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఫొటో ఎక్స్‌పోలో నాగేశ్వరరావు ఉత్తమ వెడ్డింగ్ ఫొటోగ్రాఫర్‌గా ఎన్నికయ్యాడు. ఈ అవార్డును బహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి సినిమాలలో సినిమాటోగ్రఫీ చేసిన కెఎ.సింథిల్‌కుమార్, తెలుగు సినిమాటోగ్రఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ విందా చేతుల మీదుగా ఉత్తమ ఫొటోగ్రాఫర్ అవార్డు అందుకున్నాడు. జిల్లా నుంచి దాదాపు 1600 మంది అప్లై చేసుకోగా అందులో నాగేశ్వరరావు ఎంపికయ్యాడు. రెండు రాష్ట్రాలకు చెందిన 60వేల మంది ఫొటోగ్రాఫర్లు సమక్షంలో ఈ అవార్డు అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు హుస్సేన్, ఫొటోటెక్ అధినేత అభిమన్యురెడ్డి, ఆంధ్రప్రదేశ్, వివిధ రాష్ట్రాల అధ్యక్షులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## స్నానాల లక్ష్మీపురంలో స్వచ్ఛతా రన్



*వైరారూరల్,నవంబర్19,ప్రభాతవార్త:*

ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా స్నానాల లక్ష్మీపురంలో స్వచ్ఛతా రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా ఏపిడి శ్రీదేవి, సర్పంచ్ అమ్మిక రామారావు, ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, ఏపివో అనురాధ, పంచాయతీ కార్యదర్శి భారతి, ఉపాధ్యాయులు నర్సింహారావు, విద్యా కమిటీ చైర్మన్ బొల్లం, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లు సువర్ణ లత, గ్రామదీపిక విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ మంజుల, ఆశా వర్కర్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## 27న పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ

*వైరా,నవంబర్19,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ గ్రామపంచాయతీ కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని, 27న ఆదివారం ఉదయం 10 గంటలు రామనరసయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో జిల్లా మహాసభ జరుగుతుందని, ఈ మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఏ.వెంకన్న, జి.రామయ్యలు పిలుపునిచ్చారు. శనివారం సంఘం జిల్లా కమిటీ సమావేశంలోమాట్లాడుతూ జిల్లాలో 589 గ్రామపంచాయతీల్లో 2వేల మందికి పైగా పారిశుద్ధ్యంతో పాటు నీటి సరఫరా, విద్యుత్ లైట్లు తదితర పనులు నిర్వహిస్తున్నారని, గ్రామపంచాయతీ అంటే ప్రభుత్వం అని భావించి ఏనాటిఐనా కనీస వేతనాలు లభిస్తాయని పర్మినెంట్ అవుతారని కొండంత ఆశతో పనిచేస్తున్నారని, గ్రామపంచాయతీ వర్కర్స్ ఈనాడు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాలు పరిశుభ్రత కార్యక్రమాలను సర్పంచ్‌లకు గ్రామ కార్యదర్శి మార్కులు తీసుకురావడంలో గ్రామపంచాయతీ కార్మికుకల యొక్క ముఖ్య పాత్ర ఉందని తెలిపారు.

## బాధిత కుటుంబానికి రూ. కోటి ఇన్సూరెన్స్ చెక్ అందజేత

*కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 19*

సింగరేణి మండలం గేటుకారేపల్లికి చెందిన మండెపూడి వెంకట అప్పారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా బాదిత కుటుంబానికి స్టార్ హెల్త్ అండ్ అలైట్ ఇన్సురెన్స్ కంపెనీ ప్రమాద భీమా కింద మంజూరైన రూ. కోటి చెక్‌ను ఆదివారం అందజేసారు. ఈ ఏడాది జనవరిలో రోడ్డు ప్రమాదంలో వెంకట అప్పారావు మృతి చెందిగా కారేపల్లికి చెందిన ఎజెంట యర్రా సాయి ప్రవీణ్ భీమా కంపెనీ ప్రతినిధులకు తెలిపారు. కంపెనీ నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి వచ్చిన కోటి రూపాయల డిడిని గేటుకారేపల్లిలో బార్య అరుణకు అందజేసారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ అనుకోకుండా జరిగే విపత్తులకు ఇన్సురెన్స్ కంపెనీ అండగా ఉంటుందన్నారు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఇన్సురెన్స్ తీసుకోవాలని భవిష్యత్‌లో అనుకోని ప్రమాదాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు తోటకూరి పిచ్చయ్య, కంపెనీ మేనేజర్ చందా సాంబశివరావు,

# నేటి యువత అబ్దుల్ కలామ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

## సాయిస్ఫూర్తిలో కలాం విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ



*సత్తుపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త:* మండల పరిధిలోని బి. గంగారంలోగల సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డా.ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కర్యక్రమానికిప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరోడ్రగ్ అధినేత, టీటీడీ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అధినేత మరియు రాజ్య సభ్యులుడా. బండి పార్థసారథిరెడ్డి చేతుల మీదుగా శనివారం ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. బండి పార్థసారథిరెడ్డితో పాటు ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ చెన్నుపాటి విజయ్ కుమార్, ప్రిన్సిపల్ ఊటుకూరి రత్నకుమారి, ప్రముఖులు, గ్రామ ప్రజలు, మరియు కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్, సిబ్బంది, మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనగా అనంతరం ఎంపీ బండి పార్థసారథిరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడు తూ ఏపీజే అబ్దుల్ కలాం భారత రాష్ట్రపతి పథవికి ముందు రక్షణ, మరియు, పరిశోధన, అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) లో ఏరోస్పేస్ ఇంజనీర్‌గా ప నిచేశారని తెలిపారు.

భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచారని అన్నారు. కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. 1998లో భారతదేశ పోఖ్రాన్ – II అణు పరీక్షలలో కీలకమైన , సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు పీపుల్స్ ప్రెసిడెంట్‌గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన 1997లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను అందుకున్నారని కొనియాడారు. అతను ప్రొఫెసర్ (ఏరోస్పేస్ ఇంజనీరింగ్) కూడా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ తిరువనంతపురం (II ఎస్‌టి) కి కలాం మొదటి చాన్స్‌లర్ అని అన్నారు. ఆయనను భారతదేశం యొక్క " క్షిపణి మనిషి" అని ఊహిస్తారు. 2002 రాష్ట్ర పతిగా ఎన్నికైయ్యారు. కలామ్ తన పుస్తకం ఇండియా – 2020 నాటికి బారతదేశం ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి ప్రణాళికలు సూచించారు. భారతదేశపు అత్యున్నత పౌర పురష్కారమైన భారత రత్న అవార్డుతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను ఆయన అందుకున్నారని అన్నారు. 2007 జూన్ 20 నాటికి తన పథవీ కాలం పూర్తయిన తరువాత పలు కళాశాలలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (IIఎం)షిల్లాంగ్‌లో ఉపన్యాసం ఇస్తున్నప్పుడు ఏపీజే కుప్పకూలిపోయారని అన్నారు. 2015 జూలై 27న 83 సంవత్సరాల వయస్సులో గుండెపోటుతో మరణించారని వివరించారు.

## కల్లూరులో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



*కల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త* టిపిసిసి అధికార ప్రతినిధి, నిరుద్యోగ జేఏసి చైర్మన్ కోటూరి మానవతారాయ్ పిలుపుమేరకు భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరాగాంధి జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రమైన కల్లూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధి హయాంలో బ్యాంకుల జాతీయకరన, గరిబ్ హటావో నినాదంతో భారతదేశంలో పేద ప్రజలు ఉండకూడదనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి పేదల మనిషిగా కొనియాడబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎంపిటిసి సభ్యులు లక్కిరెడ్డి గోపిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు దామాల రాజు, గునుకుల ఈశ్వరారవు, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్య శివకుమార్ నాయక్, మండల బిసి అధ్యక్షులు పాశం నాగేశ్వరరావు, కిసాన్ మండల ప్రధాన కార్యదర్శి కర్నాటి వెంకటరెడ్డి, యనమల నర్సి రెడ్డి, షేక్ బాజి, షేక్ జానిపాసా, గుగులోతు కృష్ణ, చల్లా ఆదినారాయణ, పాగా బాబురావు, కంభం నాగేశ్వరరావు, రవీంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్యబంజర్‌లో అయ్యప్పస్వాముల ఇరుముడి



*కల్లూరు, నవంబర్ 19, ప్రభాతవార్త* మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల శ్రీశ్రీ సీతారామా లయంలో అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యకమ్రానికి గురుస్వామి రాధాకృష్ణన్ నాయర్ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొరుగు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాములకు ఆశీర్వ దించి, ఈ కార్యక్రమంలో శివలీల కృష్ణస్వామి, జక్కు కృష్ణయ్య, స్వామి వంగల వేణు స్వామి, గుండ్ల, లాలయ్య స్వామి, పోలోజు కనకాచారి స్వామి, సాయిని రవి స్వామి, కార్తికేయ స్వామి, పుచ్చ శ్రీను స్వామి తదితరులకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన నారాయణరావు, లక్ష్మణరావు, బుర్రి లక్ష్మణరావు, కాకిత రామారావు, పెద్దబోయిన ఎంకి, వాసిన్ని నారాయణరావు, సిద్దు స్వామి పాల్గొని అన్నదానం విజయవంతం చేశారు.

## వి.యం. బంజర్‌లో స్వరక్షా డే



*పెనుబల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త* మండల పరిధిలోని వియం. బంజర్ జట్పీహెచ్‌ఎస్ స్కూల్ నందు శనివారం సర్వక్షా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బాలికలకు పరిశుభ్రత, బాల్యవివాహాలు, పోషకాహారం, పరిసరాల పరిశుభ్రత తదితర వాటిపై యుక్త వయస్సు బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఏసిడిపిఓ మెహరున్నీసాబేగం, సూపర్‌వైజర్లు యం. మహాలక్ష్మి, ఎస్. లక్ష్మీకాంతమ్మ, ఎఎన్‌ఎం మంగతాయారు, అంగన్‌వాడీ టీచర్ ఎం. కృష్ణకుమారి, వి. రాజేశ్వరి, ఎస్. శిరోమణి, ఆశాలు నాగమణి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిల్ విద్యాలయం వనభోజనాలు

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 19*



స్థానిక యూనివర్శిల్ విద్యాలయం విద్యార్దులు కార్తీకమాసం సందర్భంగా శనివారం కిష్టాపురంలోని మామిడి వనంలో సందడి చేసారు. ఈ సందర్భంగా విద్యార్దినీవిద్యార్దులు ఆటపాటలతో హుషారుగా ఉదయం నుండి సాయంత్రం వరకు సందడి చేసారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టికె ప్రసన్న, మేరీ సోఫియా, ప్రసాద్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసారు.




## గిరిజాతి ఆవుల సంరక్షణ క్షేత్రం సందర్శన



*సత్తుపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త :* సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతు శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో బీఎస్సీ డైరీ మరియు బీజెడ్‌సీ తృతీయ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు శనివారం ఏలూరు జిల్లా, సీతానగరం గ్రామంలో గుజరాత్‌రాష్ట్ర సంతతికి చెందిన గిరిజాతి ఆవుల సంరక్షణ క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ ప్రాంతానికి చెందిన యువ రైతు రాజు గిరిజాతి ఆవుల సంరక్షణ చేపట్టడంతో వాటి సంరక్షణ, వాతావరణ పరిస్థితులు, ఎలాంటి మెలకువలతో గిరి, రెడ్సింధు హర్యానా మరియు ఒంగోలు జాతులకు చెందిన ఆవులను సంరక్షించే పద్దతుల గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ జరిగే పూర్తి సేంద్రీయ పద్దతుల ద్వారా పశుగ్రాసాన్ని తయారు చేసే విధానం, పశువుల పేడ, మూత్రంతో జీవామృతం తయారు చేసే విధానం గురించి విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం నుంచి యువ రైతులకు ఉండే సదుపాయం గురించి విద్యార్థులకు వివరించారు. వారి సంరక్షణ ఉన్న వివిధ రకాల కొత్త వృక్ష జాతులను ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృంధం మరియ విద్యార్థులు పాల్గొన్నారు.

## జేవీఆర్ ఓసీని సందర్శించిన సింగరేణి డైరెక్టర్



*సత్తుపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త :* సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్ కాస్టును సింగరేణి డైరెక్టర్ (ఫా) ఎస్ చంద్రశేఖర్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్‌లు శనివారం సందర్శించారు. ఓసీలోని ఉత్పత్తయ్యే బొగ్గు, ఉత్పాదకతపై అధికారులకు డైరెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. సింగరేణిలోని దుమ్ము, దూలి రాకుండా సంబంధిత కంపెనీ ప్రత్యేక చొవర తీసుకోవాలని కోరారు. అలాగే సీహెచ్‌పీని డైరెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించి సమంతా కంపెనీ ప్రతినిధులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చా,రు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారి, కిష్టారం ప్రాజెక్టు ఆఫీసర్ నర్సింగరావు, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, ఎస్టేట్ ఏజీఎం బుడగం రామకృష్ణ, సివిల్ బాషా, వెల్ఫేర్ అధికారులు దేవదాస్, సంధీఫ్ పాల్గొన్నారు.

## తల్లాడలో స్వచ్ఛతా రన్




*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 19* ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్బంగా తల్లాడలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాల నుండి విద్యార్దులతో పాటు అధికారులు పాల్గొనగా ర్యాలీని ఎండివో బి రవీంద్రారెడ్డి ప్రారంభించారు. జిల్లా పరిషత్ పాఠశాల నుండి రిర్‌రోడ్ సెంటర బస్టాండ మీదుగా పాఠశాలకు చేరుకున్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎండివోకోరారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కొండపల్లి శ్రీదేవి, సర ్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, కార్యదర్శి ఉమ, ఎపిఎం శ్రీనివాసరావు, సిసిలు సుభద్ర, భద్రమ్మ, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి



**నేలకొండపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి తాము అనుకున్న గమ్యాలను చేరుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నూతన విద్యార్థులకు స్వాగత కార్యక్రమంగా 'ఫ్రెషర్స్‌డే'ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులే పోటీ పరీక్షలలో విజేతలుగా నిలుస్తున్నారని ఆమె చెప్పారు. ప్రభుత్వం రూ.12కోట్ల వ్యయంతో ఈ ప్రాంత పేద ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు డిగ్రీ విద్య అందించేందుకు బాల,బాలికలకు వేర్వేరుగా హస్టల్ వసతితో పక్కా భవనాలను నిర్మిస్తోందన్నారు. రాభోయే కాలంలో ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనేకమైన విద్యా,ఉపాధి అవకాశాల కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె చెప్పారు. అనంతరం, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎం.మాధవరావు, అధ్యాపకులు జానకి రామారావు, మాధవి, కోటమ్మ, శ్రీనివాస్, అనిత, ఎస్.ఎం.రఫీ, కోటేశ్వరరావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చావా



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తూర్పార బట్టిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తేవాలని తద్వారా కనీస మద్దతు ధర లభించడంతో పాటుగా త్వరగా మిల్లులకు రవాణా జరుగుతుందని డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల్‌కృష్ణ అన్నారు. తిరుమలాయపాలెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో జల్లేపల్లి, పిండిప్రోలు గ్రామాల్లో తొలి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు పంటను దళారీకి అమ్మి మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలని రైతులకు సూచించారు. మద్దతు ధర కోసం ధాన్యాన్ని తమ లేకుండా తీసుకురావాలని కోరారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు అధైర్య పడొద్దని సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాషబోయిన శైలజ, ఉప సర్పంచ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, డైరెక్టర్ కమ్మకోమటి నాగేశ్వరరావు, జడల రమేష్, సీఈవో శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ ఇన్‌చార్జీ ఏలూరి ఆనందరావు, ఏఈవోలు రచన, నవనీత్, ఆర్మీ రవి, లవంగి రాములు, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో మరుగుదొడ్డిని నిర్మించుకోవాలి

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** ప్రజలందరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని ఇంటింటికి మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని డీఆర్డీఏ పీడీ ఎం విద్యాచందన అన్నారు. ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛతా రన్ కార్యక్రమాన్ని శనివారం ఆమె జెండా ఊపి ప్రారంభించారు. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాయలం నుండి ప్రధాన రహదారి వరకు సాగిన ఈ ర్యాలీలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద



ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో మానవహారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంట నిర్మించుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని అదే విదంగా ఒక గుంతతో మరుగుదొడ్డిని నిర్మించినవారు మరో గుంతను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తదుపరి ప్రశంసా ప్రతాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, తహశీల్దార్ డి పుల్లయ్య, యంఈవో బీవీ రామాచారి, ఏపీవో నర్సింహారావు, ఏపీఎం అలివేలు మంగ, ఈసీ వెంకటేష్, ఏఎస్ఐ రాఘవరావు, స్పెషల్ ఆఫీసర్ రమాకుమారి, సర్పంచ్ కొండబాల వెంకటేవ్వర్లు, కార్యదర్శి సునీత, వార్డు సభ్యులు కొమ్ము శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఈజీఎస్ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాతో ఎరుపెక్కిన మానుకోట

**- అరుణోదయ కళాకారులతో కళా ప్రదర్శన**

**- ప్రారంభమైన రాష్ట్ర 6వ మహాసభలు**



**మహబూబాబాద్, ప్రభాతవార్త:** భూమి కోసం, భుక్తి కోసం సాయుధ పోరాటం కోసం అనేక ఉద్యమాలు చేపట్టి ఎంతోమందికి పోడు భూముల రక్షణతో పాటు అనేక సమస్యలను అరుణోదయ సంస్కృతి సమైఖ్య కళాబృందం సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ ఆధ్వర్యంలో పరిష్కారం చూపారు. నేటికీ ఆ పార్టీ చేసిన పోరాటాలు ఏజెన్సీ ప్రాంతంలో అనేక మంది ఆదివాసి గిరిజనులతో పాటు ఇతర సామాజిక వర్గాల రైతులు జీవిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అరుణోదయ సంస్కృతి సమైఖ్య రాష్ట్ర 6వ మహాసభలను ప్రారంభించారు. ముందుగా పట్టణంలోని ప్రధాన వీధులలో అరుణోదయ కళాబృందంతో నాయకులు ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓసి క్లబ్ ఆవరణలో మహాసభను నిర్వహించారు. ఈ సభలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొ॥ ఖాసీం మాట్లాడుతూ నేడు దేశంలో, రాష్ట్రంలో ప్రజలపై జరుగుతున్న దాడులను అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య ద్వారా ప్రజలను చైతన్యపరిచి తిప్పికొట్టాలన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం హైద్రాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో ప్రారంభమైన అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య అనేక ప్రజా పోరాటాలలో భాగస్వాములై ఉందన్నారు. ఆనాడు ఎందరో మహనీయులు తమ కళారూపంతో ప్రజల కోసం పాటుపడుతూ ప్రాణాలిచ్చిన వీరులని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులతో పాటు ఇతర సామాజిక వర్గాల ప్రజల కోసం నిరంతరం శ్రమించి జీవులన్నారు.

అలాంటి కళాకారుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించాలని భవిష్యత్తు పోరాటాల వైపు పయనించాలన్నారు. ఈ సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, పార్టీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, నాయకులు నాగన్న, మధు, ఝాన్సీ, హలావత్ లింగ్యా నాయక్, కుక్కముడి యాకయ్య, ఎస్‌కె. బాబన్న, తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**నేలకొండపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలు శనివారం నేలకొండపల్లి నందు మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటంకు నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలను పలువురు కాంగ్రేస్ నాయకులు ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు, సాక్దనిక ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, మండల కాంగ్రేస్ నాయకులు మామిడి వెంకన్న, దండా సత్యనారాయణ, దోసపాటి చంద్రశేఖర్, ముక్తాల రామకృష్ణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



**నేలకొండపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్ ప్రధమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం కార్యక్రమంగా 'ఫ్రెషర్స్‌డే'ను నిర్వహించారు. ఎంపిడివో కే.జమలారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియేట్ విద్య చాలా ముఖ్యమైనదని చెప్పారు. కళాశాల ప్రహరీగోడ, ఇతర వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హమీ ఇచ్చారు. అనంతరం కళాశాల విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్ శాస్త్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, గురవయ్య, అమోస్, భరత్, సూర్యప్రకాష్, హెన, రమాదేవి, భాసంర్కర్, లక్ష్మణ్, ప్రమోదు, బాలకృష్ణ, రవి, శివ, తిలక్, పాషా, లక్ష్మీ, వెంకటనారాయణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు భవిష్యత్తుకు పునాదులు

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** నేటి సమాజంలో విద్యార్థినీ విద్యార్థులకు, మేధావులకు గ్రంథాలయాలు భావితరాల భవిష్యత్తుకు పునాదులుగా ఉంటాయని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది గ్రంథాలయాలలో చదువుకొని మేధావులుగా, ఉన్నత పదవులను అధిరోహించారని, ఆ దిశగా గ్రంథాలయాలు ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల వేణుమాధవ్, జెర్రిపోతుల వెంకన్న, గ్రంథాలయ పాలకమండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, నాయకులు మంగళంపల్లి కన్న, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా బస్తీ దవాఖానాలు

**-పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం**
**-వైద్య నిపుణులచే 57 రకాల ఉచిత సేవలు**
**-ప్రైవేట్ ఆసుపత్రుల్లో డబ్బు వృధా చేసుకోవద్దు**
**-రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



*వైద్య విభాగం ఖమ్మం, నవంబర్ 19 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా బస్తీ దవాఖానాలకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఖమ్మం నియోజకవర్గంలోని వైఎస్ఆర్ నగర్ కాలనీ, కొత్తగూడెం ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్తీల్లోని పేదలకు ఎలాంటి సుస్తి చేసిన సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో ఇలాంటి దవాఖానాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పేదల కోసమే బస్తీ దవాఖానాలు ఆవిర్భవించాయని, వారికి అందుబాటులో నిత్యం ఉంటూ 57 రకాల ఉచిత సేవలు వైద్య నిపుణులచే నిత్యం పొందవచ్చని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అక్కడి జనాభాను బట్టి బస్తీ దవాఖానాల ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి ప్రభుత్వ లక్ష్యం నెరవారాలనే ఉద్దేశ్యంతో వారికి చేరువగా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రతి దవాఖానాలో అర్హత కలిగిన ఎంబిబిఎస్ డాక్టర్, స్టాఫ్ నర్స్, ఇతర సిబ్బంది వైద్య సేవలు పేదలకు ఎల్లవేళలా అందించాలని కోరారు. వైద్యంతో పాటు అన్ని రకాల మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, తద్వారా డయాగ్నస్టిక్ సేవల్లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని గుర్తు చేశారు. నగరంలో ఇప్పటికే వివిధ డివిజన్లలో బస్తీ దవాఖానాలు ప్రారంభించా మన్నారు. ప్రధానంగా పాము కాటు, డెంగ్యూ, కుక్కకాటు, మలేరియా సహా అన్ని రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందు బాటులో ఉంటాయన్నారు. పేద ప్రజలు అప్పు చేసి వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని, బస్తీ దవాఖానాలను వినియోగించుకోవాలని ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావా లన్నారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, కమిషన్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డిఎంహెచ్ఓ మాలతి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, కార్పొరేటర్‌లు రావూరి కరుణ, లకావత్ సైదులు,వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీలో గురువారెడ్డికి ఉత్తమ బహుమతి

*ఖమ్మం ప్రభాతవార్త :*
రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీలో ఖమ్మం నగరానికి చెందిన పి.గురువారెడ్డి(జీఆర్) ఉత్తమ బహుమతిని సాధించారు.తెలంగాణ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ శ్రీశక్తి ఫోటో ప్రోస్, ఫోటో టెక్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఫోటో ట్రేడ్‌ఎక్స్ 2022 వెడ్డింగ్ ఫోటోగ్రఫీలో ఆయనకు ఈపురస్కారం లభించింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినిమాటోగ్రఫర్ సెంథిల్ కుమార్ చేతుల మీదుగా గురువారెడ్డి(జీఆర్) ఈ పురస్కారాన్ని అందుకున్నారు. గురువారెడ్డికి ఈ పురస్కారం రావడం పట్ల నగరానికి చెందిన పలువురు ఫోటో గ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి, సినిమాటోగ్రాఫర్లు, రాష్ట్రస్థాయిఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉన్న అన్ని వ్యాధులపై నివేదిక తయారు చేయాలి

**-డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో డా.రాజ్‌కుమార్**

*భద్రాచలం ప్రభాతవార్త:*
భద్రాచలం డివిజన్‌లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడ్ (ఎంఎల్‌హెచ్‌పీఎస్) కొత్తగా 92 మందిని వైద్య ఆరోగ్య శాఖలో నియమించారు. వారిలో భద్రాచలం డివిజన్‌లో 41 మంది ఉన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్యంగా పరిధిలో సబ్ సెంటర్ పరిధిలో నియమించారు. ఈ సమావేశంలో



డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ.. సబ్ సెంటర్ పరిధిలో ఉన్న గ్రామాలలో అన్ని వ్యాదులకు సంబంధించి డేటా కలెక్ట్ చేసుకుని సబ్ సెంటర్ లెవెల్ మారుమూల గ్రామాల్లో అందరికీ అన్ని వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వైద్యం అందేలాగా కృషి చేయాలని తెలియజేశారు. అన్ని నేషనల్ ప్రోగ్రామ్స్ ఆహ్వాన కలిగి ఉండాలని తెలియజేశారు. గ్రామాల్లో అసంక్రమిక వ్యాధులు, సీజనల్ వ్యాధులు గుర్తించి ప్రభుత్వం అందించే మందులను వారికి అందే విధంగా చూడాలని తెలియజేశారు. అదే విధంగా గర్భిణీ స్త్రీలకు పరీక్ష చేసి రక్తం నమూనాలను సేకరించి టీ హబ్ ద్వారా పరీక్షలు చేయించి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నట్లయితే చికిత్స అందించవలెను అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ హెడ్‌క్వార్టర్ మైంటైన్ చేసి ప్రజలకు అన్ని విధాలుగా వైద్యం అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ హెల్త్ ప్రొవైడర్స్ ఎంఎల్‌హెచ్‌పీఎస్ డిప్యూటీ డిఎంహెచ్‌ఓ సిబ్బంది, కృష్ణయ్య హెచ్‌ఈఓ, ముత్యాలరావు డిపీఎంఓ పాల్గొన్నారు.



# ఘనంగా రాఘవ జన్మదిన వేడుకలు

**- కుమారుడిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే**

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 19 - ప్రభాతవార్త:*
ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తనయుడు రాఘవేందర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లిలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న మామిడి తోటలో వనమా రాఘవేందర్‌రావు జన్మదిన వేడుకలను అభిమానులు, శ్రేయోభిలాషులు మధ్య ఘనంగా నిర్వహించారు. భారీ గజమాలతో ఆయనను సన్మానించి అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు రాఘవను ఆశీర్వదించారు. ఆయనతో కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించారు. నియోజకవర్గ వ్యాప్తంగా వనమా రాఘవ అభిమానులు, అనుచరులు



అనేక చోట్ల సేవా కార్యక్రమాలు, రక్తదానాలు, కేక్ కటింగ్‌లు జరిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ... అభిమానులను, శ్రేయోభిలాషులను, అనుచరులను కాపాడుకోవడమే వనమా కుటుంబ బాధ్యత అని, మీ అభిమానాన్ని జీవితంలో మర్చిపోలేమని అన్నారు. అనుచరుల, అభిమానుల కోసం ప్రాణాలు ఇస్తామని, మీ అందరి ఆశీస్సులు, ఆదరాభిమానాలు ఎల్లప్పుడు మాపై ఉండాలని, చివరి రక్తం బొట్టు వరకు మీకు తోడుగా ఉంటామని రాఘవ చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్‌పర్సన్, ఎంపీపీలు, ఎంపీ టీసీలు, సర్పంచ్‌లు, వార్డు ప్రజలు, సొసైటీ సభ్యులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

